


ఉత్తరాంధ్ర
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
23-1-2025
పేజీలు 13
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# గనుల దొంగలపై రెవెన్యూ సీరియస్!

## ఉమ్మడిగా దాడులకు రంగం సిద్ధం

## అక్రమ మైనింగ్‌పై స్పందించిన తహసీల్దార్ విజయ్ కుమార్

## క్వారీ దారులకు అడ్డంగా అధికారులు గోతులు ఏర్పాటు

## గోతులు పూడ్చి తరలించుకుపోతున్న అక్రమార్కులు



వాహనాలు రాకుండా ట్రెంచ్ కొట్టిన దృశ్యం



**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్**

జిల్లా కేంద్రమైన అనకాపల్లి మండలంలోని అక్రమ క్వారీ నిర్వాహకులపై ఎట్టకేలకు అధికారులు దృష్టి సారించారు. ఇటీవల వేటజంగాలపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 84 అక్రమ మైనింగ్ పై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురించడంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. అనకాపల్లి తహసీల్దార్ విజయ్ కుమార్ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, క్వారీ మార్గాలను అడ్డంగా యంత్రాలతో తవ్వించేయాలని ఆదేశించడంతో గ్రామ రెవెన్యూ అధికారి సురేష్ సదరు క్వారీ దారులకు అడ్డంగా గోతులు తీయించారు. రెవెన్యూ అధికారుల చర్యలను అపహాస్యం చేస్తూ అక్రమార్కులు సదరు గోతులను యంత్రాలతో పూడ్చి యథేచ్ఛగా తవ్వుకుని తరలించుకుపోతుండడం విశేషం. ఈ విషయం గమనించిన వీఆర్వో సురేష్ తరువాత రోజు తహసీల్దార్‌కు వివరించగా అక్రమార్కులపై ఆయన సీరియస్ అయ్యారు. ఉమ్మడిగా మైన్స్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ శాఖలు సంయుక్తంగా దాడులు చేస్తామని తహసీల్దార్ విజయ్ కుమార్ ఈ సందర్భంగా సూర్య ప్రతినిధికి తహసీల్దార్ వివరించారు. రాజకీయ పలుకుబడితో విర్రవీగుతూ అసాంఘిక కార్యకలాపాలు చేసుకుపోతున్న అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు ఏ మేరకు కళ్లెం వేయగలరో వేచిచూడాలి.

**సూర్య ఎఫెక్ట్**

# నెలాఖరుకు పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ

## విద్యాశాఖ వర్క్‌షాప్‌లో కలెక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, జనవరి 22, మేజర్‌న్యూస్**

విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ-పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై ఎంఈఓలకు, పాఠశాలల క్లస్టర్ హెడ్ మాష్టర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పునర్వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్ధీ నష్టపోకూడదని స్పష్టం చేశారు. విద్యార్ధులు పాఠశాలకు చేసే రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్ధుల భవిష్యత్తుపై ప్రభావం చూపించే ఈ కార్యక్రమం ఎంతో కీలకమైనదిగా పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కూడా ఎటువంటి నష్టం జరగకూడదని, అందుబాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృధా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని ఆదేశించారు. ఒకవేళ ఉపాధ్యాయులను మిగులు చూపినా, వారిని ఇతర జిల్లాలకు పంపించేది లేదని, వారి సేవలను ఇక్కడే వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూల్క్ విషయంలో ఐసిడిఎస్ సిబ్బందితో కూడా చర్చించాలన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా, ఈ నెల 25 నాటికి అత్యంత ఖచ్చితమైన జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాలల వివరాలు, ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. జిల్లాలో 232 ఉన్నత పాఠశాలలు, 1317 ప్రాధమిక పాఠశాలలు, 168 ప్రాధమికోన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో సుమారు 1,05,547 మంది విద్యార్ధులు ఉన్నారని చెప్పారు. వీరిలో 61,443 మంది ఉన్నత పాఠశాలల్లో, 31,375 మంది ప్రాధమిక పాఠశాలల్లో, 12,529 మంది ప్రాధమికోన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో 3365 మంది, ప్రాధమిక పాఠశాలల్లో 3317 మంది, ప్రాధమికోన్నత పాఠశాలల్లో 952 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని చెప్పారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 303, ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నవి 221 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 162 క్లష్టర్లను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 131 క్లష్టర్లుగా మార్చడం జరుగుతుందని డిఈఓ వివరించారు. ఈ వర్క్‌షాపులో విద్యాశాఖ ఎడి గౌరీశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో ఓ ఉన్నతాధికారి అక్రమార్జన..!

## సొమ్ముల కోసం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు ఇండెంట్స్ -దొరికింది దొరికినట్లు

## దోచేస్తున్న ఆ బాస్..- లబోదిబోమంటున్న మద్యం దుకాణదారులు

**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖలో ఉన్నతాధికారి అక్రమార్జనకు తెరలేపారు. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కొత్త మద్యంపాలసీతో ప్రైవేటు మద్యం దుకాణాలు ఏర్పాటవడంతో వాటి నుంచి భారీగా రాబట్టుకోవాలని నిర్ణయించారు. రెన్యువల్ పేరుతో ఒక్కో దుకాణం నుంచి రూ.2 లక్షలు ఇండెంట్ పెట్టారు. ఆ మొత్తాన్ని వసూలుచేసే బాధ్యతను సంబంధిత ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లకు అప్పగించారు. ఈ విషయం ఆనోట.. ఈనోట జిల్లా వ్యాప్తంగా పాకడంతో సదరు వసూల్ రాజా వ్యవహారశైలిపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న కొత్త మద్యం పాలసీ ప్రకారం విజయన గరం జిల్లాలో 153 మద్యం దుకాణాలు, పార్వతీపురం మన్యంజిల్లాలో 52 మద్యం దుకాణాల ఏర్పాటుకు అధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. ఒక్కో దరఖాస్తు ఫీజు కింద రూ.2 లక్షలు నాన్‌రిఫండబుల్ మొత్తాన్ని ప్రభుత్వానికి డీడీ రూపంలో చెల్లించారు. లాటరీ ద్వారా దుకాణాలను కేటాయించారు. ప్రసుతం అన్ని దుకాణాలు ఏర్పాటు పూర్తవడంతోపాటు మద్యం విక్రయాలు కూడా జరుగుతున్నాయి. లాటరీలో దుకాణాలు దక్కించుకున్నవారికి అధికారులు అప్పటికప్పుడు తాత్కాలిక పర్మిట్లను జారీచేశారు. ఆ దుకాణాలన్నింటినీ ఇప్పుడు రెన్యువల్చేసుకోవడం ద్వారా ఏడాదికాలానికి పర్మినెంట్ జారీచేయాల్సి ఉంది. ఎక్సైజ్శాఖలో కీలకపోస్టులో ఉన్న ఒక అధికారి దీనిని తనకు అనుకూలం గా మార్చుకుంటున్నారు. లైసెన్స్ రెన్యువల్ కోసం ఒక్కోదుకాణదారుడు (లైసెన్సీ) దరఖాస్తు ఫీజు మొత్తాన్ని మామూలు కింద వసూలుచేయాలని రెండు జిల్లా ల్లోని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. దరఖాస్తు ఫీజు అంటే రూ.2 లక్షలు ప్రతీ దుకాణం నుంచి వసూలుచేయాల్సిన బాధ్యత సీఐలపై మోపారన్న మాట. కీలక అధికారి ఆదేశాల ప్రకారం జిల్లాలోని సీఐలంతా తమ పరిధిలోని మద్యం దుకాణాల నిర్వాహకులతో సమావేశం పెట్టి రెన్యువల్ కోసం ఒక్కో లైసెన్సీ రూ.2 లక్షలు చెల్లించాలని స్పష్టంచేశారు. మొదట్లో దీనికి సీఐలంతా తట పటాయించినప్పటికీ కీలక అధికారికి సన్నిహితంగా ఉండే ఇద్దరు సీఐలు అత్యుత్సాహంతో తమ పరిధిలోని లైసెన్సీల నుంచి రూ.2 లక్షలు చొప్పున వసూలుచేయడంతో మిగిలినవారంతా తప్పనిసరిపరిస్థితిలో వారి బాటలోనే నడవా ల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతమొత్తం చెల్లించేందుకు లైసెన్సీలు కొందరు నిరాకరించగా, భవిష్యత్తులో రకరకాల కేసులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పరోక్షంగా బ్లాక్ మెయిల్ చేయడంతో వారంతా తలూపాల్సివచ్చిందని మద్యం వ్యాపారులు లబోదిబోమంటున్నారు. జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరిన సదరు కీలక అధికారి ల్యాబ్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. బీఎస్సీ కెమిస్ట్రీ విద్యార్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్లకు ల్యాబ్ అసిస్టెంట్గా పదోన్నతికి అవకాశం ఉంటుంది. ఒకవేళ ఒకరికి కంటే ఎక్కువమంది అదే అర్హతతో ఉంటే వారిలో బీఎస్సీలో అత్యధిక మార్కులు పొందినవారికి మొదటిప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. తనకంటే మెరిట్ కలిగినవారు మరో ముగ్గురు ఉన్నప్పటికీ అప్పటి ఉన్నతాధికారిని ప్రసన్నం చేసుకుని సదరు కీలక అధికారి అడ్డదారిలో పదోన్నతి కొట్టేసారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మిగిలిన ముగ్గురు కోర్టులో కేసు వేయడంతో ఇప్పటికీ పెండింగ్లోనే ఉంది. తర్వాత అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్గా పదోన్నతి పొందారు. ఇక్కడ కూడా సదరు అధికారి ఏఈఎస్ గా పదోన్నతి పొం దాలంటే ఉండాల్సిన కనీస ఎత్తుకంటే తక్కువ కలిగివున్నప్పటికీ అప్పటి అధి కారులను ప్రసన్నం చేసుకుని పదోన్నతి కొట్టేసారంటూ కొందరు కోర్టులో కేసు. వేశారు. ఆ కేసు కూడా ఇప్పటికీ పెండింగ్లోనే ఉంది. స్వంతజిల్లాలో అధికారిగా పనిచేయకూడదనే నిబంధనను కూడా ఆయన తుంగలో తొక్కి తన స్వంత జిల్లాలో పని చేసేవారనే ఆరోపణలు ఉన్నాయి. పైగా అసిస్టెంట్ కమిషనర్ పనిచేస్తున్నపుడు వైసీపీ ప్రభుత్వహయాంలో చాలాకాలంపాటు ఇన్ఛార్జి డీసీగా విశాఖ, విజయనగరం జిల్లాలో బాధ్యతలు చేపట్టడంతో పాటు శ్రీకాకుళం ఇన్ చార్జి బాధ్యతలు కూడా తీసుకున్నారంటే ఆయన రాజకీయ పలుకుబడి అర్థం చేసుకోవచ్చు.




# అక్రమ గనుల తరలింపుపై విజిలెన్స్ పంజా!

## బొజ్జన్న కొండ వద్ద తనిఖీలు -రాయల్టీ లేని, ఓవర్ లోడ్ వాహనాలకు జరిమానా!

**అనకాపల్లి, జనవరి 22, మేజర్‌న్యూస్**

అనకాపల్లి జిల్లాలో అక్రమ మైనింగ్, గనుల తరలింపు పైన సంభందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని విశాఖ మైన్స్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ మురళీ కృష్ణ అన్నారు. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బొజ్జన్న కొండ వద్ద బుధవారం మైన్స్ వాహనాల తనిఖీలను ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని క్వారీలో తవ్వకాలు చేయరాదని, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా మెటల్ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ, పంచాయతీ అధికారులు అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో సిబ్బందితో కట్టడి చేయాల్సి ఉందన్నారు. సదరు అధికారులు కట్టడి చేయలేని యెడల విజిలెన్స్ రంగ ప్రవేశం చేసి ఆకస్మికంగా దాడులు నిర్వహించి జరిమానాలు విధించాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగానే నిర్వహించిన ఈ తనిఖీల్లో ఆరు వాహనాలు పట్టుబడగా ఓవర్ లోడ్ వాహనాలను గుర్తించి రవాణా శాఖ అధికారులు, రాయల్టీ బిల్స్ లేనివాహనాలని మైన్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా ఐదు వాహనాలకు రూ.82,950/- లను జరిమానా విధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటర్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ ఆర్ఐ బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# అనతి కాలంలో ప్రజల హృదయాలలో నిలిచిన గ్రేటర్ కమిషనర్




## బదిలీపై వెళ్తున్న సంపత్ కుమార్ కు ఆత్మీయ వీడ్కోలు

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, జనవరి 22, మేజర్‌న్యూస్**

పరిపాలనలో కొద్ది కాలంలో ప్రజల మన్ననలదుకున్న జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ను విశాఖ ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తో కలిసి సి.డి.ఎమ్.ఎ గా బదిలీపై వెళ్తున్న జీవీఎంసీ కమిషనర్ కు ఆత్మీయ సన్మానం తో పాటు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి జీవీఎంసీలో అన్ని విభాగాలను సమన్వయపరుస్తూ ప్రతి విభాగానికి దిక్సూచిగా ఉంటూ ప్రతి అధికారికి తగిన సూచనలు చేస్తూ, అవసరమయ్యే మౌలిక వసతులు కలపనే లక్ష్యంగా పనిచేశారని, ప్రతిరోజు ఉదయం అధికారులు, కార్పొరేటర్లు తో కలిసి వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి కృషి చేసేవారని, అలాగే జీవీఎంసీ ఆదాయం పెంచేందుకు, పార్కుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు, ప్లాస్టిక్ నిర్మూలనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. సిడిఎంఎ కి బదిలీపై వెళ్తున్న కమిషనర్ సంపత్ కుమార్ ను మనం ఘనంగా సన్మానిస్తూ సాదరంగా ఆత్మీయ వీడ్కోలు వలికావున్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి అనునిత్యం ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ తో కలిసి వార్డులలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే వారిని, విజయవాడ ముంపుకు గురైనప్పుడు ఆయన విజయవాడలో అక్కడ ప్రజలకు సేవలు అందిస్తున్న సమయం లో కూడా విశాఖ నగరంలోని మేఘాద్రి గెడ్డ నీటిమట్టం పెరుగుతుంది అని తెలియపరిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటాను ఇబ్బందులు ఉంటే వెంటనే ఫోన్ చేయండి అని భరోసా ఇచారన్నారు. అలాగే విశాఖ నగరం స్వచ్ఛ సర్వేక్షన్ నెంబర్ వన్ స్థానం సాధించేందుకు సి.డి.ఎమ్.ఎ గా సపోర్ట్ చేయాలని తెలిపారు. ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ మిషన్ డైరెక్టర్ గా పని చేసిన అనుభవంతో ఆరు నెలల

మిగతా 2లో




# అరకులో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన

## అరకు ఎంపీ డాక్టర్ తనూజారాణి




**అరకులోయ, జనవరి 22, మేజర్‌న్యూస్**

అరకులో ఎయిర్పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉందని అరకు ఎంపీ డాక్టర్ తనూజా రాణి అన్నారు. అరకులో బుధవారం పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు గిరిజన ప్రాంతం గననీయంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు గతంలో సింగిల్ లైన్ రోడ్డు ఇప్పుడు నాలుగు లైన్లుగా మారిందని అన్నారు అలాగే సింగిల్ లైన్ రైల్వే ట్రాక్ డబుల్ ట్రాక్ గా మారుతోందని గుర్తు చేశారు ఇప్పుడు పాస్పోర్ట్ సేవా కేంద్రం వచ్చింది అలాగే త్వరలో ఎయిర్పోర్ట్ కూడా వస్తుందని అన్నారు ఈ విషయంపై ఇప్పటికే సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖకి ప్రతిపాదన తీసుకు వెళ్లినట్టు చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అరకులో ఎయిర్ పోర్ట్ త్వరితగతిన వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనతి కాలంలో ప్రజల హృదయాలలో ..

(మొదటి పేజీ తరువాయి)

పని కాలంలో ప్రజలను, పాలకులను, అధికారులను కలుపుకొని ఎవరిని నొప్పించగా పనిచేశారని ఈయన కాలంలో కింద స్థాయి వర్గ ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారామ్ మాట్లాడుతూ మురికివాడల ప్రజలకు, శ్రమజీవులకు, పేద ప్రజలకు జీవీఎంసీ కమిషనర్ పాలనలో ఎంతో మేలు జరిగిందన్నారు. సిపిఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్ మాట్లాడుతూ జీవీఎంసీ అవసరాలు ప్రభుత్వం పరంగా సిడిఎంఏతో ముడిపడి ఉంటాయని కార్మిక నాయకులుగా సమస్యలతో మీ వద్దకు వస్తే సమస్యని పరిష్కార దిశగా స్పందించాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో కమిషనర్ గా పనిచేసిన ఆరు నెలల కాలం ఎంతో సంతృప్తినిచ్చిందని, అందుకు ప్రజాప్రతిథులు, అధికారులు, ఉద్యోగులు సహకరించారని తెలిపారు. జీవీఎంసీ పరిపాలనలో పనిచేసే వారిపై నమ్మకం ఉంచాలని, సమస్యలు తప్పుదోవ పట్టించే వారిని గమనించాలని, మనిషి స్థాయి చూడకుండా మనిషిగా గుర్తించి పని చేయించాలన్నారు. మురికివాడల ప్రాంతాలలో పర్యటించి ఎక్కువ అపరిశుభ్రత ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రతా చర్యలు చేపట్టానని, కౌన్సిల్, కార్పొరేటర్ల సహకారంతో పరిశ్రమల నీటి చార్జీలు పెంచి జీవీఎంసీ కి ఆదాయాన్ని పెంచామని, 500 కోట్లతో నీటి పైపులైన్లు మంజూరు చేశామని, నగరాన్ని పరిశుభ్రతతో సుందర నగరంగా తీర్చిదిద్దినట్లయితే జీవీఎంసీ కి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో మొదటి స్థానం దక్కుతుందని తెలిపారు. నగరం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సాయి శక్తులా కృషి చేశానని, అలాగే కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేయకుండా మెస్ లను ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజినీరు కు సూచించారు. ప్రతి వార్డులలో అన్ని వివరాలతో కూడిన ఒక మ్యాప్ ను రూపొందించి ప్రతి వార్డు నందు ప్రదర్శించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు సూచించారు. 1150 ఖాళీ ప్రదేశాలను సంరక్షించే దిశగా పార్కులను అభివృద్ధి చేస్తే విశాఖ పోర్ట్ ట్రస్ట్ వాటికి ఆర్థిక సహకారం అందిస్తుందని డిడి హెచ్ ఎమ్.దామోదరరావు కు సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ఎస్ హెచ్ జి మహిళల సేవలను వినియోగించి వారికి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు రివాల్వింగ్ ఫండ్ ప్రతీ వార్డులో ఏర్పాటు చేసుకోవాలని పిడి-యుసిడి కి సూచించారు. సి.డి.ఎమ్.ఎ కి వెళ్తున్నా జీవీఎంసీ కి అధిక ప్రాధాన్య ఇస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## నాన్ పి వి టి జి లకు జన్మన్ ఇల్లులు మంజూరు చేయాలి

అరకులోయ, జనవరి 22, మేజర్ న్యూస్:

భార్యాబిడ్డలతో తలదాచుకునేందుకు గూడు లేక నానా అవస్థలు పడుతున్న నాన్ పివిటిజి కుటుంబాలకు పీఎం జన్మన్ ఇల్లులు మంజూరు చేయాలని,ఆదిమ జాతి గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద మంజూరు చేస్తున్న ఇళ్ల యూనిట్ విలువను ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం బుధవారం ఆందోళన చేపట్టింది. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదిమ జాతి గిరిజనులు,నాన్ పివిటిజిలు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం,రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు కార్యాలయం ముంగిట సిపిఎం జెండాలను చేతపట్టుకుని బైఠాయించి నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇళ నిర్మాణం కోసం మంజూరు చేస్తున్న రెండు లక్షల 39 వేల రూపాయలు ఖర్చు చేసి ఇల్లు నిర్మించడం కష్టమవుతోందని ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు వాపోయారు. మొండి గోడలతో ఇల్లులు అర్థాంతరంగా నిలిచిపోకుండా ఉండాలంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇళ్ల యూనిట్ విలువను ఐదు లక్షల రూపాయలకు పెంచి విడుదల చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు గెమ్మెలి.చిన్నబాబు,కిండంగి. రామారావు మాట్లాడుతూ జన్మన్ ఇళ్ల నిర్మాణం యూనిట్ విలువను పెంచకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.అదేవిధంగా నాన్ పివిటిజీలకు నూతన గృహాలు మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అనంతరం అధికారులకు సిపిఎం, గిరిజన సంఘం నాయకులు,ఆదిమ జాతి గిరిజనులు, నాన్ పివిటిజిలు వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం,సిపిఎం కార్యనిర్వాహక సభ్యులు బుజ్జి బాబు,సత్య రావు, నితీష్, రాజశేఖర్, ఆనంద్, శేషయ్య,మత్స్యరాజు,శ్రీను,విజయలక్ష్మి,దేవి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువులతో నిత్యం ఆదాయం

## ఉచిత పశువైద్య శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలి : శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

జలుమూరు, జనవరి 22 మేజర్ న్యూస్:

పాడి పశువుల వలన నిత్యం ఆదాయం అని ఉచిత పశు వైద్య శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలని, మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం అని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట నియోజకవర్గం, జలుమూరు మండలం, లింగాలవలస గ్రామంలో పశుసంవర్ధక శాఖ బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పశు వైద్య శిభిరం ఏర్పాట్లు పరిశీలించి ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందన్నారు. రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్స తో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. పశు సంవర్ధక శాఖ జెడి కే రాజగోపాల్, డిడి వి జయరాజ్, డిడి సిహెచ్ సత్య ప్రకాష్, ఎడి ఎం. లోకనాథం, పశు వైద్యులు కే.నారాయణమూర్తి, పి.సంతోష్ కుమార్, పి రాధాకుమారి, ఎం దీప్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, స్థానిక సర్పంచ్ దుంగ స్వామి బాబు, బగ్గుగోవిందరావు, పంచ రెడ్డి రామచంద్రావు, మాజీ సర్పంచ్ గురువిల్లి ఝాన్సీ రాణి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ

### జనవరి 26న నెహ్రూ చౌక్‌లో నిరసనలో పాల్గొనండి



అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26 న రిపబ్లిక్ డే సందర్భంగా, దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అనకాపల్లిలోని దొడ్డి రాము నాయుడు కార్మిక కర్షక భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా భాగస్వామ్య సంఘాలు బుధవారం సమావేశమయ్యాయి. అనకాపల్లిలోని నెహ్రూ చౌక్ జంక్షన్ లో నిరసన, ర్యాలీ కార్యక్రమాలు చేపడతామని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు పేద ప్రజానికిమంతా విస్తృతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానికంగా ఉన్న వ్యవసాయాధారిత పరిశ్రమలైన షుగర్ ఫ్యాక్టరీలను కాపాడాలని, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలో జరుగుతున్న అక్రమాలపై తగిన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు గాడి బాలు, రైతుకూలీసంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, ఏపీ రైతు సంఘం నాయకులు గండి నాయన బాబు, తేలయ్య బాబు, ప్రజా రాజకీయ వేదిక నాయకులు కనిశెట్టి సురేష్ బాబు పాల్గొన్నారు.

## ఉర్లాంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్:

నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి కె. సునీత, ఉర్లాం రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెసర, మినుము, వేరుశెనగ, మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులను వివరిస్తూ, సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్లాం సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి రైతులు పాల్గొన్నారు.

## గోతులు తవ్వారు పూడ్చడం మరిచారు..



చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు. ఎఅపార ప్రాణ నష్టం సంభవిస్తే గాని చర్యలు తీసుకోరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, స్థానిక ప్రజలు. పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం హెడ్ క్వార్టర్ నుండి ఆల్ ఆంధ్ర రోడ్డు మార్గంలో గతంలో మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు పైప్ లైన్ వేసేటప్పుడు రోడ్డు మార్గం పూర్తిగా పాడయింది అసలే ఇరుకుల రహదారి చుట్టూ ప్రక్కలా కాలేజీలు నిత్యం స్కూలు బస్సులు ప్రభుత్వ బస్సులు విద్యార్థుల రాకపోకలు,వాహన చోదకులతో రద్దీగా ఉండే రహదారి ప్రదేశము లో ప్రస్తుతం రోడ్డుకి ఇరువైపులా కేబుల్ వర్క్ జరుగుతుండడం వల్ల రోడ్డుకి ఆనించి జెసిబి తో తవ్వకాలు చేపట్టి నేటికీ 20 రోజులు కావస్తుంది ఇంతవరకు ఆ తవ్వకాలు పూడ్చుడం లేదు అదే మార్గంలో రోజు ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడడమే కాక ప్రమాద బారిన పడుతున్నారు ప్రాణ నష్టం సంభవిస్తే గాని స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్.అండ్.బి అధికారులు పట్టించుకోరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఎస్ఎంసి కమిటీలతో ఎంఈఓ సమావేశం

నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, వి.ఎన్. పురం, దేశవానిపేట ప్రాథమికోన్నత పాఠశాలలను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉన్నతీకరణ అంశంపై విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. నూతన విద్యా విధానం ప్రకారము 60 మంది విద్యార్థుల పైబడిన ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల గా మార్చనున్నారు.

## వసతి గృహ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కోటబొమ్మాళీ, జనవరి 22, మేజర్ న్యూస్:

వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కే. నీలాచలం నాయుడు, ఎం. శ్రీనివాసరావు, జి. పాపారావు అన్నారు. ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు ఆదేశాల మేరకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్థానిక వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో బుధవారం రాత్రి చదువుకుంటున్న తీరును పరిశీలించారు. ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత శ్రద్ధ తీసుకుని రాత్రివేళ వసతి గ్రహంలో ఇష్టపడి చదవాలని, అత్యధికంగా మార్కులు సాధించాలని సూచించారు. ట్యూటర్ ఆనందరావు, వసతి గృహ సిబ్బంది ఎర్ర రాజు, ఎం. గోపి, తదితరులు వారివెంట పాల్గొన్నారు.



## 2,400 కోట్లతో రైతులకు పంట రుణాలు

### జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.తారకరామారావు



రామభద్రపురం జనవరి 22 మేజర్ న్యూస్:

జిల్లాలో ఈ ఏడాది రైతులకు పంట రుణాలు 2400 కోట్లు తో బ్యాంకు రుణాలు అందించమని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వితారకరామారావు తెలిపారు బుధవారం మండల పరిధిలోఆరిక తోట రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న రవి సీజన్ లో మరో 810 కోట్లతో బ్యాంకు ద్వారారుణాలు రైతులకు రుణాలు అందించి ఉన్నామని తెలిపారు ఈ ఏడాది 1025 హెక్టార్లు పంట నష్టం జరిగినట్లు గుర్తించమనిఇందుకోసం 1,56,272రైతులు ఇన్సూరెన్స్ చేకూర్చాలని తెలిపారు రాష్ట్రంలో విజయనగరం జిల్లా 3వ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారుఈడాది రైతుల నుంచి నాలుగు లక్షల 97 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేశామని తెలిపారు ఇంకా 30% దాన్యం కొనుగోలు చేయవలసి ఉందని తెలిపారు జిల్లాలో ఈఏడది 11 వేళ హక్టర్లు మొక్కజొన్న పంట సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు 13 హక్టర్లు మినుములు 6000 వేలు హెక్టర్ లో పెసలు 3000 వేలు హెక్టర్ లో రాగి పంట సాగు చేయడానికి లక్ష్యంగా పెట్టుకుందామని తెలిపారు ఈ ఏడాది 16 వేల మంది కౌలు రైతులు కు 70 కోట్లు రుణాలు అందించలని లక్ష్యంగా పెట్టుకుందామని ఇప్పటివరకు 6 కోట్ల రుణాలు అందించామని దీనికోసం 16 00మంది రైతులు గుర్తించమని తెలిపారు జిల్లాలో ఈ కేవైసీ 22శాతం నమోదు చేసేమని ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి వెంకటయ్య వ్యవసాయ శాఖ సిబ్బంది కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నంద బలగలో విజయ వంతంగా పశువైద్య శిబిరం



తె ర్లాం జనవరి 22 (మేజర్ న్యూస్) :

మండల పరిధిలోని నంద బలగ గ్రామం లో బుదవారం జరిగిన పశువైద్య శిబిరం విజయ వంతం గా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి జే. నరేంద్ర అధ్వర్యంలో 136 పశువులకు సాధార చికిత్సలు 54 ఆవులకు చూడు తనిఖీలు ,,15 ఆవులకు గర్భ కోశ వ్యాధి నివారణకు చర్యలు 34 పశువులకు వ్యాధినిరోధక టీకాలు 400 కోళ్లకు వ్యాక్సిన్ వేయడం వలన 126 మంది పాడి రైతులకు లబ్ది చేసుకుందని వైద్య అధికారి నరేంద్ర వెల్లడించారు. పశు వైద్య శిబిరాల ద్వారా పాడి రైతులు పశువులకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్ర్యమానికి డాక్టరు ఈ అరుణ సర్పంచ్ గులిపల్లి శ్రీనివాస రావు మాజీ జెడ్. పి.టి.సి తెంటు సత్యం నాయుడు ఎం.పి.టి.సి. నూ కం నాయుడు సచివాలయం వెటర్నరీ సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోలజామ్ గ్రామంలో పలు డయోరియా కేసులు

## అప్రమత్తమైన వైద్య అధికారులు



లక్కవరపుకోట, జనవరి 22 మేజర్ న్యూస్:

మండలములోని గోలజామ్ గ్రామం లో కొద్దీ రోజుల క్రితం డయోరియా బారిన పడిన కేసులు బయల్పడటం తోవైద్యాధి కారులు అప్రమత్తం అయ్యారు గ్రామాములో ప్రత్యేక బృందం నిత్యమూ ఉంటూ రోగులను పరీక్షిస్తున్నారు ఉచిత మెడికల్ క్యాంపు వారం ఏర్పాటు చేసి బొద్దాం పీ ఎచ్ సి డాక్టర్ శివాని వచ్చి గ్రామం లో ఇంటింటికి వెళ్లి డయారియా రావడానికి కారణాలు తెలుసుకోవడం అలాగే ఈ వ్యాధి రాకుండా అవగాహన కల్పిస్తున్నారు గ్రామం మొత్తం పరిశుభ్రం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టి రోగులకు మందులు అందజేస్తున్నారు ఇప్పటి వరకు 7 కేసులు నమోదు కాగా వారు ఇప్పుడు కోలుకున్నారని ఒకే ఒక్క కేసి ఎస్ కోట ఏరియా హాస్పటల్ కి పంపించడం జరిగింది అని ఆమె తెలిపారు నీరు మనం తీసుకునే ఆహారం కలుషిత మైనప్పుడు డయారియా వంటి వ్యాధులు వస్తాయని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటూ తీసుకునే ఆహారం నీరు కలుషితము కానివి తీసుకోవాలని సూచించారు.

## ఎస్సిపిసిఆర్ ఆదేశాలతో పిల్లల వార్డ్, ఓపి కేంద్రం ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 22 మేజర్ న్యూస్:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసిఆర్)ఆదేశాలతో నగరంలో గల రెడ్నం సూర్య ప్రసాదరావు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో పిల్లలకోసం ప్రత్యేకంగా ఓపి చీటీలు వ్రాసే కేంద్రం,తనిఖీ గది,ఆరు బెడ్లుతో ప్రత్యేక వార్డ్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూడు చోట్ల పిల్లలతో కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి,వైద్యురాలు జ్యోతిర్మయి,ఆసుపత్రి ఆర్ఎంఓ నవీన కుమార్ ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల ప్రధాన ఆసుపత్రుల్లో బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రత్యేక ఔట్ పేషెంట్ కేంద్రాలు,ప్రత్యేక వార్డులు నెలకొల్పాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు,దీనిలో భాగంగా గత నెలలో ఆసుపత్రి ఉన్నతాధికారుల సమక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జరిపిన సమీక్షలో తాము బాలల కోసం ఈ ప్రత్యేక ఏర్పాట్ల ఆవశ్యకతపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని అన్నారు,దీనికి స్పందించిన ఆసుపత్రి అధికారులు ఓపి విభాగం,వైద్య తనిఖీ విభాగం,ప్రత్యేక వార్డ్ ఏర్పాటు చేయడం ఉత్తరాంధ్ర జిల్లాల బాలల విజయంగా భావిస్తున్నామని అన్నారు,వీటి ఏర్పాటుతో బాలలకు ఎంతో ఉపయుక్తంగా మారబోతోందని హర్షం వ్యక్తం చేశారు. నేత్ర



వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు పాటిస్తూ వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఆసుపత్రిలో పెద్ద పీట వేయాలనే సంకల్పంతో వీటిని ఏర్పాటు చేశామని అన్నారు,ఆయా నూతన కేంద్రాల్లో నిర్విరామంగా పిల్లలకోసం ప్రత్యేక సదుపాయాలు,ఏర్పాట్లు జరిగేలా పర్యవేక్షణ జరిపి బాలల హక్కులను పరిరక్షిస్తామని అన్నారు,ఈ నూతన కేంద్రాలు,ప్రత్యేక వార్డు ఏర్పాటువల్ల ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిస్సా నుండి వైద్యానికొచ్చే పిల్లలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పి.ఎం.ఓ.ఓ.ఉమా శ్రీనివాస్,చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధులు,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం జిల్లా ప్రతినిధులు కె.ఎల్లయ్య,ఎం.హరీష్ కుమార్ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో అదనంగా

## ధాన్యం కొనుగోలు చేయండి : భీశెట్టి బాబ్జి



విజయనగరం టౌన్ , జనవరి 22, మేజర్ న్యూస్ :

విజయనగరం జిల్లాలో ప్రభుత్వం అనుకున్న కొనుగోలు షెడ్యూల్ కి మించి మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు బుధవారం జేసీ ని కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2024,25 సంవత్సరం కి గాను జిల్లా లో 483 ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నేటివరకు 63,916 మంది రైతులు నుండి 2,90,330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు 667 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసారని, జిల్లాలో ఇంకా ధాన్యం కొనుగోలు పెంచాలని రైతులు కోరుకుంటున్నారని అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని, లోక్ సత్తాపార్టీ నుండి కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ధాన్యం రైతుల సమస్యల అడిగి తెలుసుకున్నామని భీశెట్టి అన్నారు ప్రభుత్వం వెనువెంటనే పేమెంట్ వేసిందని రైతు ఆనందపడుతూనే కొంతమంది మిల్లర్ల అరచకాన్ని ఆపడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపించారని,కొన్ని చోట్ల 40 కేజీల బస్తాకు 41 కేజీలు తీసుకున్నారని,80 గ్రాముల సంచికి అదనంగా 2 కేజీలు తీసుకున్నారని చాలా చోట్ల ఆర్బీకె సిబ్బంది మిల్లర్ల కు సహకరించి రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆరోపించారని భీశెట్టి అన్నారు,మిల్లర్లను కంట్రోల్ చేసే వ్యవవస్థ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,రైతులకు నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు.

భజన బృందం సహకారంతో

## వీధి పేర్లు బోర్డులు ఏర్పాటు

**భజన బృందం సభ్యులను అభినందించిన గ్రామస్తులు**
**ఉప సర్పంచ్ తెర్లి యల్లంనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు**
**వీధులు వారీగా బోర్డులు ఏర్పాటు అభినందనీయం**



గరుగుబిల్లి ,జనవరి 21, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో వీధుల పేర్లుకు సంబంధిం చిన బోర్డులను ఏర్పాటు చేసేందుకు గ్రామానికి చెందిన శ్రీ గౌరీ శంకర భజన బృందం సభ్యులు ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన శ్రీగౌరీ శంకర భజన బృందం సభ్యులు సంక్రాంతి పండుగ ముందు ధను ర్మాసం సందర్భంగా నెలరోజులపాటు నగర సంకీర్తన కార్యక్రమమును నిర్వహించారు. గ్రామంలోని ఆయా వీధులలో నగర సంకీర్తన చేసిన సమయంలో కానుకల రూపంలో వచ్చిన డబ్బులను ఒక చోట ఉంచ డం జరిగిందని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి యల్ల%శీ%నాయుడు నగర సంకీర్తన సమయంలో కానుకల రూపంలో వచ్చిన డబ్బులను గ్రామం లో ఏదో ఒక సేవా కార్యక్రమానికి ఉపయోగించాలని భజన బృందం సభ్యులందరము తీర్మానించుకోవ డం జరిగిందని ఉపసర్పంచ్ యల్లం నాయుడు పేర్కొన్నారు. దీంతో వీధులు పేర్లు వారీగా బుధవారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ యల్లంనాయుడు ఆధ్వర్యంలో బోర్డులను ఏర్పాటు చేశారు. భజన బృందం సభ్యులు వీధుల పేర్లు బోర్డు లు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ స్తులు పేర్కొన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నా మని భజన బృందం సభ్యులు తెలి పారు. ఈకార్యక్రమంలో మర్రాపు శ్రీనివాసరావు(పకీరుగారిశ్రీను), చింతాడ సింహాచలం, గంట సింహాచలం, తెర్లి వసంతకుమార్, గోంగాడ తిరుపతిరావు, లచ్చిపతుల చిన్నారావు, తెర్లి యల్లంనాయుడు, ఉమామహేశ్వరరావు, రామ్మూర్తి, మర్రాపు సత్యమునాయుడు, మర్రా పు నాగభూషణ, తవిటి నాయుడు, సూర్యనారాయణ, చీకటి సత్తిలిం గం, కిర్ల సింహాచలం, కిర్ల శంకర్రావు కిర్ల గౌరు, బడే సింహాచ%శీ%నాయుడు , పొందూరు సూర్యనారాయణ, బొబ్బి లి సింహాచలం, డోకుల జగన్నాధం , భోగిల అప్పలనాయుడు, మరడాన కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులకు

ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై

## అవగాహన కార్యక్రమం


సీతానగరం జనవరి 22 మెట్రో వాయిస్...



పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారము సీతానగరం మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ వద్ద ఎస్ఐ ఎం రాజేష్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహనదారులకు . ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పై ఏఎస్ఐ ఎల్ శ్రీనివాసరావు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటోలో మితిమీరి ప్రయాణికులను ఎక్కించుకోరాదని డ్రైవర్ కి ఇరువైపులా ప్రయాణికులు కూర్చోవడానికి అనుమతించవద్దు అని, ద్విచక్ర వాహనదారులు ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించి తీరాలని, మైనర్లకు మరియు లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనాన్ని నడపడానికి అనుమతించరాదని, రోడ్డు దాటే సమయంలో ఇరువైపులా వాహనాలు రాకపోకలు గమనించి జాగ్రత్తగా రోడ్డును దాటాలని అదేవిధంగా సైబర్ నేరములు పట్ల జాగ్రత్త వహించాలని అవగాహన కార్యక్రమము నిర్వహించి ఫ్ల కార్డులు బ్యానర్ల ద్వారా చూపిస్తూ అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు తో పాటు పలువురు సిబ్బంది కూడా పాల్గొనడం జరిగినది.

## మాజీ మంత్రి అమర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అంబటి శైలేష్, నీలి ఉదయ్...

మర్రిపాలెం, మేజర్ న్యూస్:



విశాఖ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి నీలి ఉదయ్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి శైలేష్, మాజీ మంత్రి, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ ను కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జరజాపుపేటలో ఉభయ తెలుగు రాష్ట్రాలస్థాయి నాటక పరిషత్

**డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెల్లడి**



నెల్లిమర్ల, జనవరి 22, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఫిబ్రవరి 20 నుంచి మూడు రోజుల పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ కన్వీనర్, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. జరజాపుపేటలోని శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాటక పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను జరజాపుపేట గ్రామ పెద్దలతో కలిసి చనమల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 20న రాత్రి 7 గంటలకు కళాంజలి (హైదరాబాద్) కళాకారులు "రైతే రాజు" నాటికను, 8.30 గంటలకు శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ (కాకినాడ) కళాకారులు "ఎడా రిలో వాన చినుకు" నాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. 21న రాత్రి 7 గంటలకు శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక, శ్రీకాకుళం జిల్లా) కళాకారులు 'కొత్త పరిమళం" నాటికను, రాత్రి 8.30 గంటలకు విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు "దేవరాగం" నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. 22న రాత్రి 7 గంటలకు కరీంనగరకు చెందిన చైతన్య కళా భారతి కళాకారులు "చీకటి పువ్వు" నాటికను, రాత్రి 8.30 గంటలకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) కళాకారులు "నిశ్శబ్దమా నీ ఖరీదెంత?' నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా, ఉత్తమ నటుడుగా, నాటిక పోటీల న్యాయ నిర్ణేతగా ఎన్నోసార్లు అవార్డులు సాధించిన స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయని, జరజాపు పేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్, నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ల ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపం ఆవరణలో జరుగుతాయని చ నమల్లు వివరించారు. ఈ నాటక పరిషత్ ను గ్రామస్తులు, కళాకారులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయిత్ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎం. ఎం. నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, ఆరిపాక కృష్ణమాచారి, ఆరిపాక శ్రీనివాసరావు, ఆరిపాక రాము, మన్యపురి మోహనరావు, మద్దిల శ్రీను, అవనాపు మురళీకృష్ణ, తుమ్ము వెంకట రమణ, డొంక కృష్ణ, కిల్లంపల్లి రామారావు, బొలె సత్యనారాయణ, పెనుమత్స అప్పలరాజు, యడ్ల గోవిందరావు, సన్యాసిరావు, సూర్యారావు, దొర తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల

## క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ఆవిష్కరించిన ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, రవిరాంప్రసాద్...**
**పాల్గొన్న సిబ్బంది ఎన్ కుల శేఖర్, శ్రీనివాసరావు, కృష్ణ ప్రసాద్, శ్రీకాంత్, సూర్య....**



గరుగుబిల్లి, జనవరి 21,మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ నాలుగవతరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు, సీనియర్ సహాయకులు రవి రాంప్రసాద్, జూనియర్ సహాయ కులు ఎన్ కులశేఖర్, టైపిస్టు బెంకిలి శ్రీనివాసరావు, నాలుగవతరగతి ఉద్యోగులు గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, రామిశెట్టి నిర్మల, డాకోజు సూర్యప్రభాకర్, తదితరులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లాడుతూ పంచా యతీరాజ్ నాలుగవ తరగతి ఉద్యో గుల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండ ర్లను పంపిణీ చేయడం పట్ల సిబ్బం దిని అభినందించారు.

## నాలుగు గ్రామాలలో పశు వైద్య శిబిరాలు...

సీతానగరం, జనవరి 22 మేజర్ న్యూస్



మండలంలోని ఇప్పలవలస. జోగింపేట. తామరకండీ బక్కుపేట గ్రామాలలో బుధవారం నాడు పశువు ల వైద్య శిబిరాలు పశు వైద్యాధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి ఎస్ రామారావు.పశు సంవరక శాఖ ఏడి సిహెచ్ దేని కుమార్ మాట్లాడుతూ పాడే పశువులు రైతులు గ్రామాల్లో జరిగే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ శిబిరాలలో పశువులకు టీకాలు వేయబడతాయని అన్నారు అలాగే గర్భధారణ సంబంధించి వ్యాధులకు తనిఖీలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఈ వైద్య శిబిరాల ద్వారా పలు పశువులకు అవసరాల మేరకు టీకాలు వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పశ వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు బి చిరంజీవులు ఎం సంజీవరావు తోపాటు రైతులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి

**49 మంది రైతులకు 73 వేల చేప పిల్లలను పంపిణీ చేసిన కద్రక మల్లేష్.**



గుమ్మలక్ష్మీపురం, జనవరి 22, (మేజర్ న్యూస్).

కూటమి ప్రభుత్వం గిరిజన రైతులకు ఉచితంగా అందజేస్తున్న చేప పిల్లలను సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి చేపల ఉత్పత్తి కేంద్రం నందు గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన రైతులకు, చేపలు పెంపకదారులకు చేప పిల్లలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ, పార్వతీపురం ఐటిడిఏ పార్వతీపురం వారు ఆర్థిక సహాయంతో గిరిజన రైతులకు ఉచితంగా ఫింగర్ లింగ్ సైజు(80-100) గల బొచ్చు, రాగండి, ఏర్రమైలు చేప పిల్లలను 49 మంది రైతులకు గాను 73 వేలు చేప పిల్లలను పంపిణీ చేశామని అన్నారు. అలాగే కురుపాం మండలానికి చెందిన రైతులకు కూడా 14 మంది రైతులకు 16 చాప పిల్లలను పంపిణీ చేశామని అన్నారు. ఈ మేరకు గిరిజన రైతు రైతులు వాటిని సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్,గిరిజన మత్స్యకార సహాకార సంఘ ప్రెసిడెంట్ బీద్దిక సుదర్శనరావు, ఎస్టీ సెల్ కన్వీనర్ మ%శీ%డంగి భూషణరావు, మండల ఎఫ్డీఓ గోపికృష్ణ, బి ఎఫ్ ఏ వెంగలరాయుడు, సచివాలయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. మునగపాక జనవరి 22 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయం నందు మాజీమంత్రి, విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, చేతుల మీదగా కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించారు, అలాగే ఎలమంచిలి కొక్కరపల్లి గ్రామ సమాజం వద్ద అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు దిమ్మల అప్పారావు, బి శెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, కాండ్రేగుల నూకరాజు, దాసరి అప్పారావు,దొడ్డి వరాహ,పెథకం శెట్టి రామ జోగినాయుడు, కర్రి వెంకట సత్యనారాయణ, దొడ్డి గంగనాయుడు( బుజ్జి), ఆడారి కాశిబాబు,ఇల్లా నాగేశ్వరరావు, చదరం నాయుడు, మద్దాల వీధి నాయుడు, ఆడారి కాశి బాబు, కోనపల్లి రామ మోహన్ రావు, పాల్గొన్నారు

## మునగపాకలో మాజీ మంత్రి అమర్నాథ్ జన్మదిన వేడుకలు

**శీతాకాల రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం : డాక్టర్ హేమాక్షి**





సీతానగరం జనవరి22 మేజర్ న్యూస్:

శీతాకాలంలో ప్రబలే పలు ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో మంచి ఉపశమనం కలుగుతుందని బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు.పలు ఆరోగ్య సమస్యలతో వైద్యశాలకు వచ్చిన వారికి బుధవారం ఆమె తనిఖీలు చేపట్టి ఆయుర్వేద మందులు అందజేసి వినియోగించే విధానాన్ని వారికి తెలియజేసారు. వైద్యశాల ఆవరణలో ఉన్న వివిధ రకాల ఔషద మొక్కలు,వాటి ఉపయోగాలు గురించి అక్కడ వారికి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ ప్రతీ రోజూ ఆసుపత్రికి పలు ఆరోగ్య సమస్యలతో వస్తున్న వారికి ఆరోగ్య తనిఖీల నిర్వహిస్తున్నామని,ముఖ్యంగా ప్రస్తుత చలికాలంలో జలుబు, పడిసెము,దగ్గు,ఆయాసం,ఉబ్బసం,గొంతు నొప్పి,దంత,చర్మ సంబంధిత సమస్యలు ఉంటున్నాయని,ఇందుకు అవసరమైన మందులు ఆయుర్వేద వైద్యశాల లో అందుబాటులో ఉన్నాయని, వృద్ధులు ఎక్కువగా వినియోగించుకుంటున్నారనీ తెలియజేసారు.ప్రాచీన కాలం నుండి మన దేశ ఆయుర్వేద వైద్య విధానాలపై ఎంతో ప్రాచుర్యం ఉందనీ,ఆరోగ్యం విషయంలో ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ ఏఎన్ఎం వై.పద్మ ,తదితరులు ఉన్నారు.

గ్రామంలో ఉన్న స్థలాల ఆక్రమణలను

## కాపాడుకుందాం

మునగపాక జనవరి 22 మేజర్ న్యూస్



మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో గ్రామకంఠం, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవడంతో,వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువత, మరియు మహిళలు గ్రామంలో స్వచ్ఛందమైన, నిస్వార్థంతో కూడుకున్న, యూత్ ఆధ్వర్యంలో గ్రామ పరిరక్షణకార్యక్రమాన్ని ఎంతో వైభవంగా ,గ్రామ ప్రజలందరితో ఎంతో వైభవంగా జరిగింది. ముఖ్యంగా మా గ్రామమునకు ఉత్తరమున ఒకటి, దక్షిణమున ఒకటి చిన్న సైజు చెరువులు, గత 100 సంవత్సరముల క్రితం పెద్దలు ,గ్రామానికి నీటి కుంటలుగా, వర్షపు నీరు నిలువ ఉంచుటకు వీలుగా, దానము చేసియున్నారు. కొంతమంది వ్యక్తులు వాటిని కబ్జా చేసి, వారి స్వప్రయోజనాలకు వినియోగించుటకు తయారయ్యి ఉన్నారు. యూత్ అంతా ఒక తాటి మీదకు వచ్చి ,మన "గ్రామాన్ని మనం రక్షించుకుందాం "అన్న నినాదంతో ముందుకు వచ్చారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ప్రతి ఇంటికి, ఒక ఇంకుడు గుంట ,ఒక చెట్టు ,అన్నట్టుగా, మా గ్రామానికి నీటి ఎద్దడి లేకుండా, ఈ రెండు చెరువులు, రెండు కళ్ళు లాగా గత 100 సంవత్సరాలుగా కాపాడుతూ వచ్చాయి. ఈరోజు వర్షం నీరు, మురుగనీరు, ఊరు మధ్యలో ఉండి, వేసవికాలంలో త్రాగడానికి నీరు లేని పరిస్థితి ఏర్పడబోతోంది. ఇవన్నీ గ్రహించిన యువత, ఒక్క అడుగు ముందుకేసి, గ్రామసభ నిర్వహించి, వాస్తవాలను బయటకు తీస్తున్నారు. అలాగే ఈ ఆక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి కూడా తీసుకువెళ్దామని తీర్మానించారు

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.

**నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**



గుమ్మలక్ష్మీపురం. జనవరి 22, (మేజర్ న్యూస్).



గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తగూడ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలుతోయక జగదీశ్వరి బుధవారం పరామర్శించారు. కొత్తగూడ గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను, రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యవసర సరుకులను అందజేసి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, టిడిపి సీనియర్ నాయకురాలు బిడ్డిక పద్మావతి, కద్రక కళావతి మరియు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్రునైనాల మధ్య సావిత్రమ్మ అంతిమయాత్ర

**కొత్తూరులో నిర్వహించిన సావిత్రమ్మ అంత్యక్రియలు**

**అంతిమ యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు,అభి మానులు...**



గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:

ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహన రావు, మాజీ శాసన మండల సభ్యు లు ద్వారపురెడ్డి జగదీష్ , మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయ రావు, కొత్తూరు నీటి సంఘం మాజీ అధ్యక్షులు ద్వారపురెడ్డి వెంకట తిరుపతిరావుల మాతృమూర్తి ద్వారపురెడ్డి సావిత్రమ్మ(93) అంతిమయాత్ర బుధవారం బంధు వులు, అభిమానులు, గ్రామస్తులు, సమీప గ్రామాల ప్రజల అశ్రు నైనాల మధ్య సాగింది. పార్వతీపురంలోని పెద్ద కుమారుడు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు వద్ద ఉంటున్న సావిత్రమ్మ మంగళవారం ఉదయం దాదాపు 6 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. మంగళవారం పార్వతీపురంలో అభిమానులు, బంధువులు, సందర్శనార్థం పార్థీవ దేహమును ఉంచారు. బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు బేబీనాయన, మాజీ మంత్రివర్యులు శత్రు చర్ల విజయరామరాజు, మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీ వులు, అలజంగి జోగారావు, ఆర్ పి బంజ్ దేవ్ ,మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ యాళ్ళ వివేక్, డాక్టర్ గుడివాడ ప్రభాకరరావు, పార్వతీపురం పట్టణ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు, సావిత్రమ్మ పార్థివ దేహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుధవారం ఉదయం స్వగ్రామం కొత్తూరు గ్రామంలో సావిత్రమ్మ పార్థివదేహంకు అంత్యక్రియలు నిర్వహించారు. సావిత్రమ్మ మూడవ కుమారుడైన మాజీ ఎమ్మెల్సీ సభ్యు లు ద్వారపురెడ్డి జగదీష్ తలకొరివి పెట్టారు. పెద్ద కుమారుడైన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు, నాలుగవ కుమా రుడైన మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు, తోటపల్లి కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం మాజీ అధ్యక్షులు ద్వార పురెడ్డి వెంకటతిరుపతిరావు, తది తరులు పాడె మోశారు. అయితే అమెరికాలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు ప్రముఖ కార్డి యాలజిస్ట్ డాక్టర్ ద్వారపురెడ్డి కృష్ణమోహన్ కుటుంబం వచ్చేందుకు విమానాలకు వాతావరణం అనుకూ లించకపోవడంతో అంత్యక్రియలు కార్యక్రమానికి హాజరు కాలేకపోయా రు. అంత్యక్రియలు కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరి యు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూధనరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు, ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనువాస రావు, ద్వారపురెడ్డి కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహాబోధి ఆలయంలో పూజ చేయడం నిర్వహించిన స్పీకర్ అయ్యన్న దంపతులు

నర్సీపట్నం జనవరి 22 మేజర్ న్యూస్:



స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి మరియు ఉప స్పీకర్ కె. రఘు రామ కృష్ణ రాజు , వారి సతీమణి బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా భావించబడుతుంది. ఈ ప్రాంతంలోనే భగవంతుడు బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృక్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుంద"ని తెలిపారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుంటూ ఆధ్యాత్మిక చింతనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ ఉన్నారు.

## పశువుల వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**వైద్యాధికారి నూకేశ్వరరావు**



రావికమతం జనవరి 22 మేజర్ న్యూస్:

నోరులేని మూగజీవాల వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు డాక్టర్ బాల తేజ డాక్టర్ నూకేశ్వరరావు లు హితవు పలికారు. మండలంలో కన్నంపేట గ్రామంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు . పశువులకు సోకే . నట్టల నివారణ, నులుపురుగుల నివారణ, కు చికిత్స అందించారు.వివిధ రకాల వ్యాధులకు ముందస్తు వ్యాక్సిన్లు ను వైద్యాధికారులు వేశారు. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించే గ్రాశాన్ని పశువులకు మేతగా ఇవ్వాలని వైద్యులు సూచించారు 119 పశువులు ను రైతులు శిబిరానికి తీసుకొచ్చారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గంటల వెంకటరమణ శిబిరాన్ని ప్రారంభించారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా రావాలమ్మ తల్లి జాతర



కొత్తవలస జనవరి 22 మేజర్ న్యూస్.

మండలం లోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల గల కొత్త సుంకరపాలెం గ్రామ దేవత ఇవ్వెల్పు అయినా శ్రీ రావాలమ్మా జాతర మహోత్సవ బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుండి ధూప దీప నైవేద్యాలతో అభిషేకాలు నిర్వహించి మధ్యాహ్నం గరిడీలు. తప్పుడు గుళ్ళు. మహిళా కోలాటంతో మందు గుండు సామాగ్రి కాల్చుకుంటూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ముక్కలు తీర్చుకున్నారు. ముందుగా అమ్మవారికి గ్రామంలో గల చావడి దగ్గర 101 బిందుల స్నానం చేయించి పులవేషాధారణ మహిళల వేసిన కోలాటం నడుమ గ్రామం నుండి గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా డబ్బులు వాయిద్యాలు నడుమ ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించి అమ్మవారికి చీరా సారే లతోమొక్కలు తీర్చుకున్నారు రావాలమ్మ అమ్మవారిగా పిలిచే భక్తురాలు మార్గ మధ్యలో నాటుకోడిలను కొరుకుతూ పలువురిని ఆశ్చర్య పరిచింది. ఈ విషయంపై పెద్దలని కోరగా ఇది ఇప్పటి ఆచారం కాదని తాత ముత్తాతల నుంచి వస్తున్నటువంటి ఆచారమని గ్రామ పెద్దలు చెప్తున్నారు ప్రతి ఏడాది కనుమ పండగ వెళ్లిన వారంనాడు ఈ పండగ జరుపుకోవాలని ఆనవాయితని ఈ జాతర చేయడం వలన గ్రామంలోని అందరూ సుభిక్షంగా ఉండి పంటలు బాగా పండుతాయని ప్రగాఢ నమ్మకంతో రావాలమ్మ అమ్మవారి జాతరను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు . అనంతరం రాత్రికి డాన్స్ బేబీ డాన్స్ గ్రామంలో రేలారే రేలా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు

## అనధికారికంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



రాధిక మతం జనవరి 22 మేజర్ న్యూస్ :

మండలంలో టి అర్జాపురం అర్జాపురం పంచాయతీ డోలవానిపాలెంలో అనధికారికంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేశామని కొత్తకోట ఎస్ఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు. స్టేషన్ పరిధిలో నాటు సారా తయారీ, కోడిపందాలు, జూదం పై నిఘా ఉంచమన్నారు. దీనిలో భాగంగా డోలవానిపాలెంలో మద్యం అనధికారికంగా అమ్ముతున్నారని స్పష్టమైన సమాచారం అందిందన్నారు.. ఈ మేరకు బుధవారం సిబ్బందితో తనిఖీలు చేపట్టగా 31 మద్యం సీసాలతో వ్యక్తి పట్టుబడ్డరని తెలిపారు. ఈ మేరకు ఆయనను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు.

## ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం

**ఆక్రమణలు గుర్తింపులో వైఫల్యం**

రావికమతం జనవరి 22 మేజర్ న్యూస్ :



మండలంలో మేడివాడ పంచాయతీ శివారు అప్పలమ్మ పాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణ ఆక్రమణల ఫిర్యాదుపై విచారణ ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం కారణంగా చతికలబడింది ఈ గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆవరణ ను ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని అప్పికొండ భాస్కరరావు,మడక సత్తిబాబులు స్థానిక ఎండిఓ, ఎంఈఓ, తాసిల్దారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందన లేకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదికలో మరో ఫిర్యాదు సమర్పించారు. దీంతో స్థానిక అధికారులు చలనం ప్రారంభమైంది. పాఠశాల ఆవరణ గుర్తింపు బాధ్యత రెవెన్యూ శాఖదని మండల పరిషత్ అధికారులు కాదు గ్రామపంచాయతీ కె పాఠశాల ఆవరణ ఆక్రమణలు తొలగింపు అధికారం ఉందని రెవెన్యూ అధికారులు అంటున్నారు. దీంతో ఆక్రమణలపై విచారణ వాయిదా పడుతూ వస్తుంది. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ 2011లో జారీ చేసిన జీవో నెంబర్ 188 ప్రకారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల ఆక్రమణల తొలగింపు, ఫిర్యాదులపై విచారణ పంచాయతీ పాలకవర్గం బాధ్యతని తాసిల్దార్ బి. వెంకటరమణ మండల పరిషత్ మండల విద్యాశాఖ, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తూ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ సర్వే చేపట్టి హద్దులు గుర్తిస్తామని వివరించారు. దీనికోసం పాఠశాలకు తరలిరావాలని లిఖితపూర్వకంగా ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి ఎంఈఓ హాజరు కాలేదు ఆక్రమణ గుర్తింపు తొలగింపు తమ బాధ్యత కాదని ఈవో పి ఆర్ డి బానోజీరావు వాదనలు వినిపించారు. దీంతో ఆక్రమణల గుర్తింపు కార్యక్రమం నిలిచిపోయింది.

## గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు సన్మానం



మునగపాక జనవరి 22 మేజర్ న్యూస్

మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర గీత ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు దాటిన 16 మంది దంపతులకు సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా గీతా ప్రచార సమితి కన్వీనర్ శరగడం పరదేశి నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం కుటుంబ వ్యవస్థ బలహీన పడుతుందని, తల్లిదండ్రుల పట్ల, వృద్ధుల పట్ల, గౌరవం తగ్గిపోతుందని, ప్రభుత్వం పెన్షన్ ఇస్తే తప్ప వృద్ధులు బ్రతకలేని పరిస్థితిలో ఉన్నారని ఈ పద్ధతి ఈ పరిస్థితి మారాలి అన్నారు, రేపు రాబోయే రోజుల్లో మనం కూడా వృద్ధులు అవుతావని అది గ్రహించాలనే అన్నారు, రాముడు తండ్రికి, తండ్రి మాటకు విలువను ఇవ్వడం వలన, రాముడు దేముడై, ప్రజల హృదయాలలో, గుడిలో దేవుడిగా పూజలు అందుకుంటున్నారని, విఘ్నేశ్వరుడు కూడా, అమ్మానాన్నల చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేయడం వలన, పూజకు అర్హత పొందాడని, భగవద్గీతలోశ్రీకృష్ణ పరమాత్మ కూడా నేనే తల్లి, తండ్రి అని చెప్పాడని, దాని అర్థం తల్లిదండ్రులను దైవ స్వరూపంగా భావించాలని, బాల్యంలో పూజించాలని, యవ్వనంలో గౌరవించాలని, వృద్ధాప్యంలో ప్రేమతో పోషించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నరసింగరావు, పాల సంఘం మాజీ అధ్యక్షులు పెత కంశెట్టి రామ జోగినాయుడు, మల్ల జోగు నాయుడు, మల్ల సంతోష్, ఎల్లపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఆర్యవైశ్య సంఘం పిఆర్ఓగా పుట్ట మోహన్ రావు



మాడుగుల జనవరి 22 మేజర్ న్యూస్

అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (పి ఆర్ ఓ) గా మండలం సత్యవరం గ్రామానికి చెందిన పుట్ట మోహన్రావును నియమిస్తూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో ఈ మేరకు ఆదేశాలు ఇచ్చినట్టు బుధవారం తెలిపారు. ఇప్పటికే ఈయన మాడుగుల మండల ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నియమింప పడ్డారు. అలాగే గత 15 సంవత్సరాలుగా కింతలి గాదిరాయి వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షునిగా, క్లబ్ అధ్యక్షునిగా, జోన్ చైర్మన్ గా, జిల్లా సభ్యునిగా, జంపిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ గా వాసవి మాత కి సేవలు అందిస్తున్న ఈయన తన స్వగ్రామైన సత్యవరం మోదమాంబ ఆలయ కమిటీ చైర్మన్ గా, రామాలయ%శీ%, శివాలయం కమిటీల సభ్యులుగా కూడా వ్యవహరిస్తున్నారు.ఇవే కాకుండా మరికొన్ని సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఇటు సంఘ పరంగా, అటు సామాజిక పరంగా ఎన్నో సేవలు అందిస్తున్నారు. తాజాగా ఈయన సేవలను గుర్తించిన ఆర్యవైశ్య మహాసభ మాడుగుల, చీడికాడ, కే కోటపాడు, దేవరపల్లి, చోడవరం మండలాలకు నియమించడం పట్ల ఆయా మండలాల వాసవి క్లబ్బులు, ఆర్యవైశ్య మహాసభ కమిటీలు అభినందనలు తెలిపాయి. నాపై నమ్మకంతో నన్ను ప్రోత్సహించి మరో బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షునికి, జిల్లా అధ్యక్షునికి, కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## హెల్మెట్ లేకపోతే లైసెన్సు సస్పెన్షనే..

అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:

డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ లేకపోతే సదరు ద్విచక్ర వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయాలని రవాణా శాఖ అధికారులను కోరామని పట్టణ ట్రాఫిక్ సిఐ ఎం వెంకట నారాయణ అన్నారు. స్థానిక జాతీయ రహదారి పైన నూకంబిక ఆలయ అర్చి వద్ద బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై అధికారుల ఆదేశము ప్రకారం వాహనాలు తనిఖీ చేసి హెల్మెట్ ధరంచకుండా రెండోసారి పట్టుబడిన 10 మంది ద్విచక్ర వాహనదారులకు 3 నెలలు పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయాలని రవాణా శాఖ అధికారులకు రికమాండ్ చేయడం జరిగిందన్నారు. కావున ప్రతి ద్విచక్ర వాహనము నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంభందించిన పత్రాలు కలిగి డ్రైవింగ్ చేయాలని అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

## రబీలో సాగు చేసే వివిధ పంటలపై ఆత్మ వారి సౌజన్యంతో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

గొలుగొండ జనవరి 22 మేజర్ న్యూస్



గొలుగొండ మండలంలోవి ప్పల పాలెం గ్రామంలో.ఎ.డి.ఎ కె ఝాన్సీ లక్ష్మి అనకాపల్లి అపరాల.లో యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు తరువాత వరిలో నారుమడిదశలో సూక్ష్మ పోషకం అయిన జింక్ వాళ్లు వాడక వాటి ఉపయోగాలు గురించి వివరించారు ప్రోగ్రామ్ కోఆర్డినేట్ రాజ్ కుమారుకె.వి.కె కొండెంపడి వరిలో నూతన వంగడాలు గురించి రైతులకు వివరించారు సైంటిస్ట్ డాక్టర్ ఏ సౌజన్య.కె.వి.కె.కొండెంపడి వరిలో నారుమడి యాజమాన్యం ఎరువులు యాజమాన్యం కలుపు యాజమాన్యం గురించి కులాంక్షంగా రైతులకు వివరించడమైనది డాక్టర్ సత్తిబాబు హార్ట్ సైంటిస్ట్ కె.వి.కె.కొండెంపడి పూలు కాయ కూరలుపంటల సాగు విధానం మార్కెటింగ్గై మరియు కె,వి.కె.కొండంపడిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ పంటల యొక్క విత్తనాలు నారు మొక్కలు గురించి రైతులకు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు గొలుగొండ ఎం ఏ ఓకె సుధారాణి ప్రభుత్వ పథకాలు గురించి రైతులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లబిల్లి శ్రీనివాసరావు లగుడు నాని బాబు రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొంటున్నారు

## మిరాకిల్ సంస్థల అధినేత లోకం ప్రసాద్‌కు
# చనమల్లు శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, జనవరి 22, మేజర్ న్యూస్:**
జనసేన నాయకుడు, మిరాకిల్ విద్యా సంస్థల అధినేత లోకం ప్రసాద్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకుడు, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ లోకం నాగమాధవి. లోకం ప్రసాద్ దంపతులను ఈ సందర్భంగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. రాజకీయ రంగంలో మంచి భవిష్యత్తు సాధించి అత్యున్నత స్థాయికి ఎదగాలని చనమల్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చనమల్లు వెంకటరమణతో పాటు నెల్లిమర్ల మండలానికి చెందిన పార్టీ నాయకులు యడ్ల గోవిందరావు, కరుమజ్జి గోవిందరావు, ఎం. ఎం. నాయుడు. నల్లి బంగారు చంద్రశేఖర్, తుమ్ము వెంకటరమణ, జమ్ము నారాయణరావు, చింతపల్లి అప్పలస్వామి,మద్దిల అప్పన్న. రవ్వా నాని పాల్గొన్నారు.

## 24 న ఆరిలోవ ప్రాంతాలలో
# విద్యుత్‌కు అంతరాయం

**ఆరిలోవ, జనవరి 22, మేజర్ న్యూస్**
తేదీ 24న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు 33/11 కేవీ, పైనాపిల్ కాలనీలో మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు ఆరిలోవ ఏఈ తెలిపారు. దీనిలో భాగంగా పైనాపిల్ కాలనీ , ముడ సర్లోవ, శ్రీ కృష్ణ పురం, రామకృష్ణ పురం, ఎస్ ఎస్ ఎన్ నగర్, కామాక్షి నగర్, సిఐడి ఆఫీసు, జే ఎన్ యు ఆర్ ఎమ్ బ్లాక్స్ , శ్రీకాంత్ నగర్ లేఔట్ , కనక మహా లక్ష్మీ నగర్, రాజీవ్ నగర్, పోలీస్ స్టేషన్ , టి ఐ సి పాయింట్ , అరిలోవ లాస్ట్ బస్సు స్టాప్ , పాండురంగ పురం, నెహ్రూ నగర్, దుర్గా బజార్, లక్ష్మి నగర్, శివాజీ నగర్, ప్రగతి నగర్ తదితర పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగును. వినియోగదారులు గమనించి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ పోలాకి శ్రీనివాస రావు కోరారు.

## అరుకు ఉత్సవాలు రద్దు చేయాలని ఆందోళన.



**దుంబ్రిగుడ, జనవరి 22 మేజర్ న్యూస్:-**




నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు అరకులో ప్రభుత్వం నిర్వహించనున్న ఉత్సవాలను రద్దు చేయాలని ఉత్సవాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్సవాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కించుమండ వారపు సంతలో ఆందోళన చేశారు.గిరిజన గ్రామాల్లో తాగు నీరు,రోడ్డు వంటి సమస్యలతో గిరిజనులు ఇబ్బంది పడుతుంటే వాటిని పరిష్కారం చేయాల్సింది పోయి ఉత్సవాలు పేరిట ప్రజధనాన్ని వృధా చేయడం సరికాదని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి చిన్నస్వామి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లను తొలగిస్తే ఊరుకోం
### జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం బ్యూరో, జనవరి 22, మేజర్ న్యూస్ :**
వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన పేరుతో పింఛన్లను తొలగిస్తే ఊరుకోబోమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, జిల్లా వైకాపా అధ్యక్షులు, భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సామాజిక పింఛన్లను తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వం ఈ పునః పరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మంచానికే పరిమితమై కదల్లేని స్థితిలో ఉన్న వికలాంగుల పింఛన్లను ఇటీవలే ఇంటింటికీ వెళ్లి పునఃపరిశీలన చేయడంతో, ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న కదల్లేని స్థితిలో దయనీయ పరిస్థితిలో ఉన్న అటువంటి పింఛన్‌దారులంతా ఇప్పుడు తమ పింఛన్ ఉంటుందో, ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు రూ.6వేలు పింఛన్ పొందుతున్న వికలాంగుల పింఛన్లను గురువారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో, వీరిలో కూడా ఆందోళన మొదలయ్యిందని చెప్పారు. అధికారులు ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పరిశీలనా కేంద్రాలకు వచ్చి తనిఖీలు చేయించుకోవాలని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంతోమంది శారీరక వికలాంగులు తమంతట తాము ఈ కేంద్రాలకు చేరుకోవడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని పేర్కొన్నారు. అలాగే మానసిక వికలాంగులను సైతం కేంద్రాలకు తీసుకురావడం చాలా కష్టమని చెప్పారు. ఈ ప్రక్రియ వికలాంగులను అన్నివిధాలా బాధించేదేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత ఉన్న వికలాంగుని పింఛన్‌ను తొలగించినా, తమ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మజ్జి శ్రీనివాసరావు ప్రకటించారు.

## జనసేన కి గాజు గ్లాసు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేసిన అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్ , జనవరి22, మేజర్ న్యూస్ :**
రాష్ట్రాన్ని నిర్మాణాత్మకమైన అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడంలో ఇసుక రేణువులు మూల పదార్ధంగా తయారయిన గాజు గ్లాసు కీలక పాత్ర పోషిస్తుందని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ అన్నారు. రిజిస్టర్డ్ పార్టీగా ఉన్న జనసేన ఇప్పుడు రికగ్నైజ్డ్ పార్టీగా ఆవిర్భవించి, గాజు గ్లాసును శాశ్వత ఎన్నికల గుర్తుగా పొందడం పట్ల అవనాపు విక్రమ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు.సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన పార్టీ రికార్డు సాధించి, పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్న జనసేన పార్టీకి గుర్తింపు నిచ్చి, ఎన్నికల గుర్తుగా గాజు గ్లాసును కేటాయించినందుకు కేంద్ర ఎన్నికల కమీషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలుపెరగని పోరాటాలతో , ఆశయ సాధనకు అంకురిత దీక్షతో, రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తూ, పార్టీని ఉన్నత శిఖరాలపై ఉంచిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయ కొణెదల పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ అభినందనలు తెలిపారు.

# తాండవిస్తున్న అపారిపారిశుధ్యం


### వ్యాధులు బారిన పడుతున్న ప్రజలు
### పార్వతీపురం డంపింగ్ యార్డ్ తో
### ఇబ్బందులు పడుతున్న, ప్రజలు, వాహనచోదకులు
### పట్టించు కొని మునిసిపల్ సిబ్బంది



**పార్వతీపురం, జనవరి 22, మేజర్ న్యూస్ :**
ఎప్పుడు ఎటువంటి వ్యాధి ప్రభలుతుందోనని పురప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పార్వతీపురం పట్టణంలో 30 వార్డులు ఉన్నాయి. సుమారు లక్ష మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. ఐదు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. బెలగాం లో రెండు, జగన్నాథ పురంలో ఒకటి, మునిసిపల్ ఆఫీసు దగ్గర ఒకటి, కొత్తవలస లో ఒకటి నిర్మాణం చేపట్టి నీటి సరఫరా చేస్తున్నారు. అయితే పార్వతీపురం పట్టణంలో ఇంకా మంచినీటి పథకాలు నిర్మించవలసి ఉంది. రోజు తప్పించి రోజు మంచి నీటి కోసం అర్రులు చాస్తున్నారు ప్రజలు. ఒక్కొక్కసారి త్రాగు నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. 9 కాలనీల్లో మంచినీటి సమస్య జటిలింగా మారింది. అలాగే వీధి రోడ్లు శిదిలావస్థకు చేరుకున్నాయి. అసలు ప్రజలకు పార్వతీపురం పట్నంలో ఉంది. అదేమిటంటే వర్షాకాలంలో వర్షాలు కురిసేటప్పుడు రోడ్లపై నీరు నిలబడిఇళ్లల్లోకి వెళ్ళిపోతుంది. దీనికి కారణం పట్టణంలో పలు చెరువులు ఆక్రమణలకు గురి కావడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. చెరువులను కబ్జా చేసి ప్లాట్లుగా నిర్మించుకున్నారు. ఇల్లులు కూడా నిర్మించుకున్నారు. ఆక్రమార్కులకు అండగా అధికారులు ఉండడంతో పట్టణంలో నూటికి 90 శాతం చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయి. ఆ కారణం చేత వర్షాకాలంలో వర్షం నీరు వెళ్లడానికి ఏ దారి లేక పట్టణంలోనే నిలవ ఉండిపోయి ప్రజలకు ఇబ్బందిగా మారింది. మరి అధికారులు స్పందించి చెరువులు కబ్జా నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

మురుగు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఇళ్లల్లోకి కంపు కొడుతోంది. ఒకవేళ జరగకూడని జరిగితే ప్రతి ఒక్కరూ రకరకాల రోగాలతో మంచం పట్టవలసిందేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్ష మంది జనాభా కలిగిన పార్వతీపురం పట్టణంలో సరైన రహదారులు లేకపోయినా...జిల్లా కేంద్రంగా విడదీసి ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసింది. సౌకర్యాలు సమకూర్చకుండా పరిపాలన ప్రారంభించింది.ప్రస్తుతం ఉన్న అధికారులు పట్టణ అభివృద్ధి పై దృష్టి సారించడం లేదన్నది పట్టణాన్ని చూస్తే తెలుస్తుంది. ప్రతిరోజు ప్రజలకు త్రాగునీరు అందించాలని, కాలువలు నూతనంగా నిర్మించాలని, చెత్తాచెదారాన్ని పట్టణానికి దూరంగా పారబోయడానికి డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.అన్నింటికంటే ముందుగా పారిశుధ్యం పై దృష్టి సారించి ప్రజలకు ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. పట్టణంలో సమస్యలు తిష్ట వేసినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో ఎవరికి అర్థం కావడం లేదని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.





## చిలకాం,చినగుడబ,
# ఉచిత పశువైద్య శిబిరాలు
### డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు
### చిలకాంలో తనిఖీలు నిర్వహించిన సిబ్బంది శ్రీరాములునాయుడు




**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:**
మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం చిలకాం, చినగుడబ, గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహి%శీ%చారు. ఈమేరకు చిలకాం గ్రామంలో సర్పం చ్ ద్వారపురెడ్డి గంగమ్మ ఉచిత పశు వైద్య శిబిరమును ప్రారంభించారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాల్లో మండల పశుసంవ ర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తో పాటు, పశు వైద్య సిబ్బం ది మంత్రబుద్ధి శ్రీరాములునాయు డు, ఆలుగుల వెంకటి, తదితర వైద్య సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం రైతులకు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి



**తగరపువలస, జనవరి 22, మేజర్ న్యూస్:**
స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా పితా మహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడని గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలోని ఔన్నత్యాన్ని తెలియజేశారు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు బహుభాషా శాస్త్రవేత్త, సంఘసంస్కర్త గిడుగు అని శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు అని గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చిందని పండితులకే పరిమితమైన సాహిత్యసృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ వీలైందని గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి, బుగత మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## నాగమణి ని పరామర్శించిన పంచకర్ల సందీప్



**భీమునిపట్నం, జనవరి 22, సాత్వి న్యూస్ :**
టీడీపీ యువ నాయకురాలు నాగోతి నాగమణి ని జనసేన పార్టీ భీమునిపట్నం నియోజకవర్గ ఇంఛార్జ్ పంచకర్ల సందీప్ నాగమణి నివాసంనకు వెళ్లి ఆమెను పరామర్శించారు. జనవరి 5 న నాగమణి తల్లి మరణించడంతో బుధవారం పెద్ద కార్యం నకు వచ్చిన ఆయన నాగమణి ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం
### హాజరైన అదనపు డిప్యూటీ డైరెక్టర్ పి మోహిని కుమారి



**ఆనందపురం జనవరి 22 మేజర్ న్యూస్**
ఆనందపురం మండలం గొట్టిపల్లి గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ఈ శిబిరానికి హాజరైన అదనపు డిప్యూటీ డైరెక్టర్ పి.మోహిని కుమారి హాజరై , ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని, దూడలు అన్నింటికీ నట్టల నివారణ మందులు క్రమం తప్పకుండా త్రాగించాలని సూచించారు . వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించుకోవడం వలన సీజనల్ వ్యాధులు నుండి పశువుల్ని కాపాడుకోవచ్చని సూచించారు శాస్త్రీయ పద్ధతిలో పశు యజమాన్య విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 46 పశువులుని తనిఖీ చేశారు, మరియు 25 లేగ దూడలకి నట్టల నివారణ మందులు తాగించారు. లేబొరెటరి వారు కూడా హాజరై పేడ పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. పి. అనిల్ కుమార్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ పక్కదారిపై చోద్యం తగదు

**దుంబ్రిగుడ, జనవరి 22 మేజర్ న్యూస్ :-**



ప్రభుత్వం పంపిణి చేస్తున్న బియ్యం పక్కదారిపై అధికారలు చోద్యం చూస్తుండడం సరికాదని తెదేపా మండల అధ్యక్షుడు టి సుబ్బారావు హెచ్చరించారు. మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. పేద గిరిజనులకు నెల వారిగా ఉచిత రేషన్ కల్పిస్తోందన్నారు. ప్రతినెల విధిగా సివిల్ సప్లయ్ అధికారులు జీసీసీ ద్వారా గోడౌన్ లకు చేరువేస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో డిపోల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడున్నాయని చెప్పారు. డిపోల ద్వారా గిరిజన లబ్ధిదారులకు డీలర్లు, పొదుపు సంఘాలు ఉచిత రేషన్ను పక్కదారి పట్టించి లబ్దిదారుల కళ్లల్లో కన్నీటి పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ గిరిజనులు ఆనందంగా జరుపుకోవాలనే సంకల్పంతో ముందుగానే కోటా బియ్యం, పంచదార, పప్పు, నూనె వంటి నిత్యావసర సరకులను డిపోలకు సరఫరా చేసిందన్నారు ఇప్పటికైన సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి పక్కదారి పట్టిన రేషన్ బియ్యంపై విచారణ చేపట్టి బాధ్యులను తొలగించాలన్నారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన మా హెచ్చరించారు. ఆ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ దన్నెరావు, మండల కార్యదర్శి చినగెన్ను, బొంజుబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంజనా దేవి చారి టబుల్ ట్రస్ట్
# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గొలుగొండ జనవరి 22 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో అంజనా దేవి చారి టబుల్ ట్రస్ట్ రూపొందించిన 20 25 నూతన సంవత్సరం క్యాలెండర్ ని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజవర్గ ఇన్చార్జి రాజాన సూర్యచంద్ర ఆవిష్కరించారు బుధవారం గొలుగొండ మండలంలో అంజన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పినపోతుల నాగు కొత్తకోట రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ అంజన దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయ మన్నారు భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని దానికి తన పూర్తి సహకారాలు ఉంటాయని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లాడి సురేష్ గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు సీనియర్ నాయకులు రేగు బిళ్ల శివ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ కోన నారాయణరావు గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి బీసీ సెల్ అధ్యక్షులు దుక్కల రమేష్ తదురులు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వైద్యాధికారికి అభినందనలు
# తెలిపిన బిజెపి నాయకులు

**పుష్పగుచ్ఛాలు అందజేసిన బిజెపి అధ్యక్షులు అశోక్, రాము, నరసింగ రావు, తదితరులు**

**శాలువ కప్పి సన్మానించిన పెదిరెడ్డి అశోక్ తదితరులు**




**గరుగుబిల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రాథ మిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణ లోని ఆయుష్ వైద్య కేంద్రంకు వైద్యాధికారిగా బాధ్యతలు స్వీక రించిన డాక్టర్ కర్రి కాసులవర్మకు మండల బిజెపి నాయకులు అభి నందనలు తెలియజేశారు. ఈమేర కు హెూమియోపతి వైద్యాధికారి డాక్టర్ కాసులవర్మకు మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ,బీజేపీ నాయకులు తుమ్మగుంట రాము, కలిశెట్టి నరసింగరావు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినం దనలు తెలియజేశారు. అదేవిధంగా మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో శాలువాకప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది దాసరి మృత్యుంజయరావు, పొన్న గంటి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్లను
# తొలగిస్తే ఊరుకోం

**మజ్జి శ్రీనివాసరావు భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్**



**ఆనందపురం జనవరి 22 మేజర్ న్యూస్**

వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన పేరుతో తొలగిస్తే ఊరుకోబోమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, జిల్లా వైకాపా అధ్యక్షులు, భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సామాజిక పింఛన్లను తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వం ఈ పునః పరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మంచానికే పరిమితమై కదల్లేని స్థితిలో ఉన్న వికలాంగుల పింఛన్లను ఇటీవలే ఇంటింటికీ వెళ్లి పునఃపరిశీలన చేయడంతో, ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న కదల్లేని స్థితిలో దయనీయ పరిస్థితిలో ఉన్న అటువంటి పింఛన్‌దారులంతా ఇప్పుడు తమ పింఛన్ ఉంటుందో, ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు రూ.6వేలు పింఛన్ పొందుతున్న వికలాంగుల పింఛన్లను గురువారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో, వీరిలో కూడా ఆందోళన మొదలయ్యిందని చెప్పారు. అధికారు

# పలాస ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి సన్నాహాలు

**పనులు వేగవంతంగా నికి ముహూర్తం ఖరారు.**

**స్థలాన్ని పరిశీలించిన జర్నలిస్టులు.**

**పలాస, జనవరి 22, మేజర్ న్యూస్**



పలాస కాశీబుగ్గ వీర గున్నమ్మ ప్రెస్ క్లబ్ సొంత భవనం నిర్మాణం చేపట్టేందుకు జర్నలిస్టులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కాశీబుగ్గ రామకష్ణ పోలీస్ క్వార్టర్స్ వీధిలో ఉన్న ప్రెస్ క్లబ్ కు కేటాయించిన ఖాళీ స్థలాన్ని బుధవారం ప్రెస్ క్లబ్ సభ్యులు పరిశీలించారు. భవన నిర్మాణానికి ప్లాన్ తయారుచేసి వేగవంతంగా నిర్మాణ పనులు చేపట్టేందుకు ముహూర్తం కూడా ఖరారు చేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ మహరణ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రెస్ క్లబ్ ఖాళీ స్థలాన్ని అమ్మేసారని వదంతులు ఎవరు నమ్మవద్దని అన్నారు.అటువంటి విమర్శలు చేసిన వారికి కొద్ది రోజుల్లో ప్రారంభించబోతున్న పనులే సమాధానం చెబుతాయని అన్నారు.ఖాళీ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఎపియు డబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు చిక్కోలు జగదీష్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు (ఎలక్ట్రానిక్ మీడియా) నేతాజీ,సీనియర్ జర్నలిస్టులు అంది రామకృష్ణ,నాని,తిరుమల,బోసు, నాగరాజు,రమేష్,వాసు,మేఘన,పల్లి కృష్ణ,మోస.కుమార్,గణేష్,రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 13వ వార్డులో తెలుగు తమ్ముళ్ల హవా

**శ్రీ కృష్ణాపురంలో అక్రమ అదనపు నిర్మాణాలు**

**సచివాలయం సెక్రెటరీ మహేష్ అండతో జోరుగా నిర్మాణాలు**

**స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ నిర్మాణాలకి తెలుగు తమ్ముళ్లు వసూల్**

**ఆరిలోవ, జనవరి22, మేజర్ న్యూస్**



జీవీఎంసీ, 13వ వార్డు శ్రీకృష్ణ పురం, పైనాపిల్ కాలనీ, దారపాలెం ప్రాంతంలో తెలుగు తమ్ముళ్ల హవా జోరుగా కొనసాగుతుంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుంచి విపరీతమైన అనధికార అక్రమ నిర్మాణాలు చేపట్టడం మొదలయ్యింది. ఎక్కడ నిర్మాణం చేపట్టాలన్న తెలుగు తమ్ముళ్ల పర్మిషన్ లేకపోతే అక్కడ నిర్మాణాలు చేపట్టడం ఇబ్బందికరంగా మారుతుంది. ఒక్కొక్క నిర్మాణం బట్టి రేటును లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం మాది హీరోలమ్ మేమే అంటూ సచివాలయం సెక్రటరీలను బెదిరిస్తూ వాళ్లతో ముడుపులు అందుకుంటున్నట్లు సమాచారం. పైనాపిల్ కాలనీ లో ఓ వ్యక్తి ఆయన స్థలంలో ఒక చిన్న బాత్రూం కట్టుకుంటుండగా తెలుగు తమ్ముళ్లు మీడియా పేరు చెప్పి వేళల్లో వసూలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా శ్రీకృష్ణాపురం గిరిజన కాలనీ, క్యాచ్ మెంట్ ప్రాంతం కావడంతో ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. గిరిజన వాసులు ఆ ప్రాంతంలో నివాసం ఉండడంతో గిరిజనులు ఒక్కరు ఇద్దరు స్లాబ్ వరకు ఎమ్మెల్యే సహాకారంతో నిర్మాణాలు చేపట్టారు. శ్రీకృష్ణ పురం రోడ్డుకు రెండో లైన్లో ఎటువంటి పర్మిషన్ లేకుండా జీవీఎంసీ గండి కొడుతూ పై అదనపు అంతస్తు కు ఓ టిడిపి కార్పొరేటర్ భర్త అండతో నిర్మించారు. ప్రతి ఒక్క నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పేరు వినియోగించుకోవడంపై నియోజకవర్గంలో ఉన్న మంచి పేరు, ప్రఖ్యాతలను తెలుగు తమ్ముళ్లు తీసేస్తున్నారంటూ ఎమ్మెల్యే అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా 13వ వార్డు పై దృష్టి సారించి తనకు, పార్టీకి చెడ్డపేరు తెస్తున్న వారిపై పార్టీ నుంచి తొలగించాలని పలువురు కోరారు. అక్రమ అదనపు అంతస్తుల పై జీవీఎంసీ కమిషనర్ చర్యలు చేపట్టాలని కోరారు.

# రొయ్యల హేచరీల ఆకస్మిక తనిఖీలు




**భీమునిపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్**

:జాయింట్ కలెక్టర్/ చైర్మన్, టాస్క్ ఫోర్స్ కమిటీ, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు పి.లక్ష్మణరావు, జాయింట్ డైరెక్టర్, మత్స్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం భీమిలి మండలంలోని రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో మంగమారిపేట మరియు తిమ్మాపురం సమీపంలోని పలు హేచరీలలోని వసతులు, రొయ్య పిల్లల ఉత్పత్తి ప్రక్రియలో వాడుతున్న ప్రోబయోటిక్స్, ట్రీట్మెంట్ ప్లాంట్స్, బ్రూడ్ స్టాక్ లను పరిశీలించారు. తదుపరి పరీక్షల నిమిత్తం ఎంపెడ (%వీూజుణాూ%) వారు నమూనాలు సేకరించారు. ఆక్వా కల్చర్ మరియు ఆక్వా సంబంధ యూనిట్లలో నిషేధిత యాంటీబయోటిక్స్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిన దృష్ట్యా టాస్క్ ఫోర్స్ కమిటీ ఈ యూనిట్ లను పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయక్- ఎ.డి. ఎం పేడ (%వీూజుణాూ%), అభిప్రియ-డ్రగ్ ఇన్స్పెక్టర్, ఆనంద్ రావు - ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్, లావణ్య- మత్స్య శాఖ అభివృద్ధి అధికారి హెచరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పి.ఎన్. వి. ప్రసాద్ మరియు డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## భర్త ప్రవర్తనపై అనుమానంతో
# ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



**నర్సీపట్నం జనవరి 22 మేజర్ న్యూస్:**

కాకినాడ జిల్లా శంకవరం గ్రామానికి చెందిన వైదాసు సత్యవతి (47) నర్సీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం. తమ కుమార్తె జామి శిరీష ను జామి ప్రసాద్ తో 22.07.2018 సంవత్సరంలో పెద్దల సమక్షంన వివాహం చేయడమైనది , వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె కుమార్తె 21.01.2025 న సాయంత్రం 5:00 గంటల సమయంలో తన ఇంటి బెడ్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. శిరీష భర్త జామి ప్రసాద్ కు అక్రమ సంబంధం ఉందని భర్త ప్రవర్తన పై అనుమానం తో గొడవలు పడినట్లు దాని పై ఆమె తల్లిదండ్రులు తన భర్తకు అటువంటిది ఏమిలేదు అని ఎంత చెప్పిన వినకుండా క్షణికావేశంలో ఉరి వేసుకునట్లు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. .

# సామాజిక పెన్షన్లు పునః పరిశీలన

**హాజరైన ఎంపీడీవో జానకి**



**ఆనందపురం జనవరి 22 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలంలో ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి, బుధవారం మండలంలో గల గంభీరం, చందక, గొట్టిపల్లి, పాలవలస, ముచ్చర్ల మరియు మామిడిలోవ పరిధిలోని 9 మంది హెల్త్ పెన్షనర్లను వారి నివాసం వద్ద, జిల్లా నుండి వచ్చిన డాక్టర్ల బృందం ఎంపీడీవో డాక్టర్. వి.జానకి గారితో కలిసి హెల్త్ పెన్షన్ కొరకు అర్హతను పరిశీలించడమైనది.

# దావోస్ పర్యటనలో మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే విజయచంద్ర

**పార్వతీపురం, జనవరి 22, మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో దావోస్ పర్యటనలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కలిసి పర్యటించడంపై నియోజకవర్గ టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .అలాగే దావోస్ పర్యటనలో భాగంగా భారత్ బయోటెక్ ఎండి, మాస్టర్ కార్డు సీఈవోలను కలిసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తమ నియోజకవర్గానికి ఈ పర్యటనలో భాగంగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు జిల్లాకు వస్తే నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశం ఉంది.దావోస్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర తన నియోజకవర్గం లేదా జిల్లా లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు వస్తాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గొలు గొండ మండలం ఎంపీడీవో మేరీ రోజ్ బీసీ కార్పొరేషన్ రుణాలు గురించి

**గొలుగొండ మండల జనవరి 22 మేజర్ న్యూస్**




గొలుగొండ మండల ఎంపీడీవో మేరీ రోజ్ మన మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 61 మంది లబ్ధిదారులకు 50 పర్సెంట్ సబ్సిడీతో రెండు లక్షల రూపాయలు రుణాలకు అరగదు కలిగిన అభ్యర్థుల ను ఎంపిక చేయవలసిందిగా బీసీ కార్పొరేషన్ నింది ఆదేశాలు వచ్చాయని తెలిపారు

## ఆరిలోవ పోలీస్ స్టేషన్
# రహదారికి శంకుస్థాపన

**కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నగర కమిషనర్ శంఖబ్రత బాగ్చీ**




**ఆరిలోవ, జనవరి 22, మేజర్ న్యూస్**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో స్టేషన్ వెళ్లేందుకు వీలుగా కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంపీ శ్రీ భరత్, నగర కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చీ, విశాఖ తూర్పు శాసనసభ్యులు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం వారు చేతులు మీదుగా పూజా కార్యక్రమాలతో, వేదమంత్రాలతో కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 60 లక్షలు జివిఎంసి నిధులతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ 1 అజిత జూవెరి, ద్వారక ఏసిపి అన్నపు నరసింహమూర్తి, ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి , టిడిపి సీనియర్ నాయకులు ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్, బలగ సుధాకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలి.

**మున్సిపల్ కమిషనర్ రామారావు.**

**పలాస,జనవరి 22,మేజర్ న్యూస్.**



రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్న ఉపాధి శిక్షణ కు దరఖాస్తులు చేసుకోవాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు బుధవారం తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రధానమంత్రి ఇ న్టర్న్ షిప్ ప్రోగ్రాం లో 500 కంపెనీలలో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు వీలుగా 800 కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతి యువకులకు అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ పథకానికి పదవ తరగతి,పాలిటెక్నిక్,బిబిఏ,బిఎస్సి, ఐటిఐ,బి ఫార్మసీ అర్హతలు ఉండాలని, వయసు 24 సంవత్సరముల లోపు ఉండాలని అన్నారు.కుటుంబ ఆదాయం సంవత్సరానికి 8 లక్షల రూపాయలు లోపు ఉండాలని,ఈ ఇంటర్న్‌షిప్ నకు రూ.5000 నుండి రూ.6000 వరకు స్టైఫండ్ ముందుగా చెల్లిస్తారు అన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ కాల వ్యవధి 12 నెలలు ఉంటుందని,దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 27వ తేదీ చివరి తేదీగా ఉందని, ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

# అప్పుల బాధతో వివాహిత ఆత్మహత్య

**ప్రైవేటు సంస్థ వేధింపులే కారణమా..?**

**చీపురుపల్లి, జనవరి 22 మేజర్ న్యూస్:**



తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఆపై అప్పులు తీర్చాలని వేధింపులు వాటిని భరించలేక 43 ఏళ్ల వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని రామాంజనేయ కాలనీ లో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు ఇచ్చిన వివరాలు ఇలా వున్నాయి. పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ప్రహరీ గోడను ఆనుకుని చిన్న పాన్ షాప్ నిర్వహించుకుంటున్న వడ్డాది తులసి కి డ్రైవర్ క్షత్రియ రాంసింగ్ అనే వ్యక్తితో 2009లో వివాహం అయ్యింది. వారికి 15 ఏళ్ల బాలుడు, 9 ఏళ్ల పాప వున్నారు. కాగా ఇద్దరు కష్టపడి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ఇంటి, ఇతర అవసరాల నిమిత్తం చేసిన అప్పులు ఆమె మెడకు చుట్టుకున్నట్టు స్థానికులు తెలిపారు. గత రెండు మూడు రోజుల నుంచి ఒక ప్రైవేటు సంస్థకు చెందిన వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి చేసిన అప్పు తీర్చాలని బెదిరింపులకు దిగడంతో గత్యంతరం లేక ఇంటిలోని బెడ్ రూంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానికులు చెబుతున్నారు. సీఐ శంకర్రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భర్త రాంసింగ్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### నక్క వానిపాలెం, గొర్లి వానిపాలెంలో

# పశువైద్య శిబిరాలు

**పరవాడ ,జనవరి 22, మేజర్ న్యూస్:**

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ పరవాడ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి అన్నారు. పాడి రైతులందరూ ఈ పశువైద్య శిబిరాలలో నిర్వహించే పశువులకు,గొర్రెలకు, మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేబడుతున్న ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడిరైతులు వినియోగించుకొని తమ పాడిని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.నక్కవానిపాలెం,చింతల గొర్లవానిపాలెం గ్రామాలలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో 247 పశు వులకు నట్టలు నివారణకు మందులు త్రాగించి,వ్యాధి నిరోధక టీకాలు,గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణకీర్తి,వాడ చీపురుపల్లి మరియు లంకెలపాలెం పశువైద్యులు డా.సురేష్ కుమార్,డా.అశ్విని ప్రపుల్లా,పశు సంవర్ధక శాఖ సహాయకులు బాలాజీ,భాస్కర్,పద్మ, నూకరత్నం, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు

### గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్ ) పర్సన్ ఇంచార్జ్ గా

## బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 22, మేజర్ న్యూస్:**

గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్ ) లిమిటెడ్ కశింకోట పర్సన్ ఇంచార్జ్ గా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనర్ ఫర్ కోఆపరేషన్ %డ% రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ శాఖ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ను అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్ ఈ సి ఎస్ ), కశీంకోటకు అధికారిక పర్సన్–ఇన్–చార్జ్‌గా నియమిస్తూ వ్యవసాయం %డ% సహకార శాఖ ప్రభుత్వ ఉత్తర్వులు జారిచేసిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అడిట్ అధికారి ఎం.శ్యామల, అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (ఆర్.ఈ.సి.ఎస్) ప్రాజెక్ట్ ఇంజనీర్ జె. ప్రసాద రావు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## రెడ్డివారి గుండాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ, జనవరి 22, మేజర్ న్యూస్:**


స్థానిక రెడ్డి వారి ఆరాధ్య దేవత గుండాలమ్మ అమ్మవారిని తీర్థ మహోత్సవ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం రెడ్డివారి కుటుంబ సభ్యులు గుండాలమ్మ అమ్మవారి తీర్థం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం సంత బయలు వద్ద ఏర్పాటు చేసిన భారీ అనుసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యేను సాలువా, పుష్పగుచ్చాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఇన్చార్జి పంచకర్ల ప్రసాద్, మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాథరావు, స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు , పైలా రామచంద్ర రావు , మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, కన్నూరు వెంకట రమణ , చింతకాయల ముత్యాలు , రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు , వర్రీ పరదేశి నాయుడు,79 వ వార్డు అధ్యక్షులు శివ , గొన్న రమాదేవి , సుందరపు శ్రీను , ఉత్సవ కమిటీ ప్రతినిధులు రెడ్డి ఎర్నాయుడు,రెడ్డి చిన్నా, రెడ్డి రాధాకృష్ణ, రెడ్డి వెంకు నాయుడు, నాగేష్,రెడ్డి రామారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత రక్తదానం చేయాలి

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన. - 738 మంది రక్తదానం.**
**రాష్ట్రం లో పలాస మొదటి స్థానం.**
**ఇప్పటివరకు రాష్ట్రం లో రాయదుర్గం నియోజకవర్గం 725.**
**పలాస నియోజకవర్గం అధిక మించి 738 యూనిట్లు సేకరణ.**
**పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం.**



**పలాస,జనవరి 22,మేజర్ న్యూస్**



అన్నదానం చేస్తే ఒక పూట ఆకలి తీరుతుందని, విద్యా దానం చేస్తే జ్ఞానం పంచవచ్చని,రక్తదానం చేస్తే ప్రాణదాతలుగా నిలుస్తారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.నిత్య జీవితంలో ఎంతో మందికి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని,అటువంటి పరిస్థితి ఏర్పడకుండా యువత రక్తదానం చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపు నిచ్చారు.పలాసలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం విశాఖపట్నం ఎన్టీర్ ట్రస్ట్,శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి,టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి,కాశీబుగ్గ ప్రాణదాత, శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును స్మరించుకుంటూ,రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ముందుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు.రక్త నిల్వలు లేకపోవడంతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని,రక్తం దానం చేయడం ద్వారా మరో ప్రాణం కాపాడ గలుగుతమని చెప్పారు.ప్రతీ వ్యక్తి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు.దీంతో ఆరోగ్యంగా ఉంటారని, మరలా కొత్త రక్తం తయారవుతుందన్నారు. ప్రతీ ఏడాది టిడిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని,ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని చెప్పారు.రక్తదాన శిబిరంలో సుమారు 738 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని,రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### బీసీ కార్పొరేషన్ రుణాలు ఎంపికకు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు

# నాయకులు, కార్యకర్తలతో భేటీ



**గొలుగొండ మండలం జనవరి 22 మేజర్ న్యూస్**

మన మండలానికి మంజూరైన బీసీ కార్పొరేషన్ ద్వారా 61 యూనిట్లు మంజూరయ్యాయి అని తెలుగుదేశం పార్టీ అధ్యక్షు అడిగర్ల అప్పలనాయుడు తెలిపారు అలాగే పార్టీకి గ్రామస్థాయిలో నుండి కష్టపడి నా బూత్ లెవెల్ నెంబర్లకు ఇవ్వాలని సూచించారు వారందరికీ మండలంలో 52 పోలింగ్ కేంద్రాలో బూతు కన్వీనర్లుగా టిడిపి కోసం పనిచేసిన కార్యకర్తలకు ఇవ్వాలని మిగిలిన 9 రుణాలు జనసేన పార్టీకి బిజెపి పార్టీకి ఇవ్వాలని నిర్ణయించినట్టు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

## గోవాడ చక్కెర పరిశ్రమ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

**జిల్లా యూనిట్ గా అభివృద్ధికి ప్రణాళిక**
**అభివృద్ధిలో జిల్లాను మొదటి స్థానంలో నిలుపుదాం**
**జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర**




**అనకాపల్లి ప్రతినిధి/చోడవరం,జనవరి 22, మేజర్ న్యూస్:**

గోవాడ చక్కెర కర్మాగార సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు భూగర్భ, గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా చోడవరం నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటన లో ముందుగా గంధవరం గ్రామంలో నిర్మిస్తున్న విత్తనాభివృద్ధి సంస్థ కు చెందిన విత్తన అభివృద్ధి, శుద్ధి, నిల్వ కేంద్ర%శీ% పనులను జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు తో కలిసి పరిశీలించారు. విత్తన కేంద్రం వివరాలను జిల్లా మేనేజర్ కే. నాగ సాయిబాబు వివరించారు. 4.7 కోట్లు రూపాయలు వ్యయం తో ఐదు ఎకరాల విస్తీర్ణంలో 20వేల చదరపు అడుగుల వైశాల్యంతో, 16 వేల క్వింటాళ్ల విత్తనం నిల్వ సామర్థ్యంతో కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు, మార్చి 31 నాటికి నిర్మాణం పూర్తి కావస్తోందని తెలుపగా భవనానికి కావాల్సిన కరెంటు తదితర మౌలిక సదుపాయాలు త్వరగా కల్పించుటకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశించారు. అనంతరం గోవాడలో గల చోడవరం కోఆపరేటివ్ చక్కెర కర్మాగారాన్ని సందర్శించి రైతులు, ఉద్యోగాలతో సమావేశం నిర్వహించారు. కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ వి. సన్యాసినాయుడు కర్మాగారం ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేశారు.శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు మాట్లాడుతూ 25 వేల మంది రైతులు 32 వేల ఎకరాలలో చెరుకు పండించే వారని ప్రస్తుతం గిట్టుబాటు ధర లేక సాగు విస్తీర్ణం తగ్గిపోయిందని తెలిపారు. అన్ని సహకార చక్కెర కర్మాగారాలు మూతపడ్డాయని ప్రస్తుతం గోవాడ చక్కెర కర్మాగారం మాత్రమే పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఈ కర్మాగారం కూడా మూతపడే పరిస్థితిలో ఉందని తెలిపారు. కర్మాగారం భవిష్యత్తుపై రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం ఆదుకొని కర్మాగారాన్ని నడిపించాలన్నారు. చెరకు బదులుగా మొక్కజొన్న పంటను ప్రోత్సహించి ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఉత్పత్తుల దిశగా ఆలోచించాలని కోరారు. కార్మికులకు 6 కోట్లు, రైతులకు సుమారు మూడు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. కర్మాగారం సుమారు 40 కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ తో ఉందని తెలిపారు. అదే విధంగా ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన రోడ్లు నిర్మించాలని కోరారు. నర్సీపట్నం, చోడవరం మీదుగా పెందుర్తి వరకు రోడ్డు విస్తరించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కర్మాగారం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ప్రతి జిల్లా ఒక యూనిట్ గా అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం వేల కోట్ల రూపాయల నిధులు అందజేస్తుందని, విశాఖ ఉక్కు కర్మాగారానికి 11440 కోట్లు రూపాయలు సహాయం అందజేసినట్లు తెలిపారు. జిల్లా పర్యటనను వెనుకబడిన చోడవరం ప్రాంతం నుండి ప్రారంభించామని, జిల్లా అభివృద్ధికి చోడవరం నుండి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. చక్కెర ఫ్యాక్టరీ కొనసాగుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, కర్మాగారంలో చక్కెర లాభదాయకంగాని పక్షంలో ప్రత్యామ్నాయ ఉత్పత్తులైన ఇథనాల్, బయోడిజల్ తయారీకి అవసరమైన సహకారాన్ని అందిస్తామని, సంవత్సరం పొడుగునా విద్యుత్తు ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.అనంతరం నిర్మాణంలో గల తహసిల్దార్ కార్యాలయం భవనాన్ని, రైతు బజార్ దుకాణ సముదాయాన్ని పరిశీలించారు. భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పర్యటన కార్యక్రమంలోజిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, స్థానిక శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు, రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, తాసిల్దార్ ఏ రామారావు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### సూర్య కథనానికి

# “స్పందనకు వందనం “

**- పూరిల్లుదగ్ధం శీర్షికా ప్రచురణకు స్పందించిన దాతలు.**



**నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్ :**

కష్టాల్లో మేమున్నామని బాసట కల్పిస్తూ మానవత్వం పరిమళించి బాధితులకు భరోసా కల్పించిన సంఘటన. పోలాకి మండలం తలసముద్రం పంచాయతీ కొల్లివలస గ్రామంలో 21వ తేదీ జరిగిన అగ్ని ప్రమాద సంఘటనపై సూర్య కదనానికి స్పందించి పోలాకి మండలం ఉపాధ్యాయులు, తలసముద్రం పంచాయితీ ప్రజలు, నరసన్నపేట పట్టణంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా కార్యకర్త, మార్పు ఈశ్వరయ్య, ఈశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ ఆధ్వర్యంలోని మిత్ర బృందం అగ్ని ప్రమాద కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. తమ స్నేహితుల బృందం చే ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారు. గ్రామస్తులు నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి అందజేశారు. మానవత్వం పరిమళించిన వేళ ఆ పేద కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చిన అందరికీ నేటి దినపత్రిక సూర్య కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

### సమీష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో

# ముందుకు తీసుకువెళ్దాం

**జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేబాధ్యత అధికారులపై ఉంది**
**మంజూరైన పనులు గ్రౌండింగ్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**జిల్లాలో గుంతల మరమ్మత్తు పనులు జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలి**
**రాష్ట్ర అబ్కారి, భూగర్భ గానుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 22, మేజర్ న్యూస్బీ**



అనకాపల్లి జిల్లాను విశాఖపట్నం జిల్లాతో సమానంగా అభివృద్ధి లో నిలిపేందుకు అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర,అబ్కారి, భూగర్భగానుల శాఖ మంత్రి మరియు అనకాపల్లి జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన పంచాయత్ రాజ్, డ్వామా, జిల్లా పరిషత్, గృహనిర్మాణ, రహదారుల, జలవనరుల, భూగర్భ గానుల శాఖలపై జరిగింది. ఈ సమావేశంలో, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాలో తలసారి ఆదాయం లో గాని, రాష్ట్ర స్తుల దేశియా ఉత్పత్తి మన జిల్లా 12 స్థానం ఉందని, విశాఖపట్నం జిల్లా 1 వ స్థానం లో ఉందని. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని 2029 నాటికీ విశాఖ జిల్లా తో సమానంగా పోటీ పడేలా అందరం కృషి చెయ్యాలని పిలిపునిచ్చారు. ఇటీవల అచ్చుతాపురం లో ఎన్ టి పి సి గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేసినందుకు ప్రధాన మంత్రికి, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సమీక్ష సమావేశ ద్వార ధన్యవాదములు తెలిపారు. జిల్లాకు మంజూరైన అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేసి, వినియోగంలోకి తీసురావాలన్నారు. జిల్లాలో గుంతలు మరమ్మత్తు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలనీ, రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మార్చి నెలాఖరులోగా నిధులు ఖర్చుచేయవలసి ఉన్న దృష్ట్యా అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు రూపొందిం చిన దగ్గర నుండి, టెండర్లు, పనులు పూర్తి అయ్యేవరకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు, అనకపల్లి లో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నకు భూములకు అందించిన నిర్వాసితులకు సంబందించిన సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాల న్నారు. జిల్లాను వ్యవసాయరంగం తోపాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి బాటలో నిలిపేవిధంగా నియోజకవర్గ స్థాయిలో పారిశ్రామిక పార్క్ లు ఏర్పాటుచేసి ఔత్సాహిక పరిశ్రమవేత్తలతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రతీ మండలంలోనూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించేందుకు ల్యాండ్ బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. సమీష్టి కృషితో అభివృద్ధి పథంలో అనకాపల్లి జిల్లాను అన్నిరంగాల్లో ముందుంచేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పారిశ్రామికరంగ అభివృద్ధికూడా సమిష్టి కృషి చేస్తామన్నారు. పేదప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా త్రాగునీరు, రోడ్లు, వంటి మౌలిక సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు వేపడ చిరంజీవి రావు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర, శాసనసభ్యులు అనకాపల్లి కొణతాల రామకృష్ణ, మాడుగుల బండారు సత్యన్నారాయణ, యలమంచిలి సుందరపు విజయ కుమార్, చోడవరం కె ఎస్ ఎన్ రాజు, పెందుర్తి పంచకర్ల రమేష్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి సత్యన్నారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### అంగరంగ వైభవంగా

## గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు.

**ప్రతి వీధి నుంచి తరలి వచ్చిన యువతి, యువకులు.**



**అనకాపల్లి, జనవరి 22, మేజర్ న్యూస్:**





స్థానిక గవరపాలెంలో వేంచేసియున్న శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద ఉత్సవకమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్ అప్పారావునాయుడుఆధ్వర్యంలో కొణతాల నూకమహాలక్ష్మినాయుడు దంపతులు, పొలిమేర రవి దంపతులచే అతి ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల వార్షిక కళ్యాణం నిర్వహించారు. వధూవరులుగా అలంకృతులైన శ్రీ గౌరీపరమేశ్వరుల కళ్యాణం విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించిన అనంతరం ఆలయ పురోహితులు నేతేటి సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా కళ్యాణం జరిపించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన భారీ సారె ఊరేగింపును జనసేన పార్టీ నాయకులు భీమర శెట్టి రామకృష్ణ (రాంకీ) ప్రారంభించగా తీన్మార్, బ్యాండ్, సన్నాయిమేళం, తాడుపెద్దు సేవ తదితర మేళతాళాల నేపథ్యంలో డిజే దరువుల సందడిలో వందలమంది యువకులు, అన్ని వీధుల నుంచి విచ్చేసిన రెండు వేల మంది ముత్తయిదువులు స్వామి వారికి, అమ్మవారికి కళ్యాణకానుకలుగా సమర్పించడానికి తీసుకొచ్చిన బూరెలు, అరిసెలు, గవ్వలు, సున్నిపాకులు, పూతరేకులు, జంతికలు, మురుకులు, పాలముంజలు వంటి తినుబండరాలతో పాటు పసుపు కుంకుమలు, విబూదిలింగం, చీరలు, కాయగూరలు, వాహనములు, ఇంటి ఫర్నిఛర్ లతో సతకంపట్టు నుండి సంతబయల, చింతావారి వీధి, మెయినురోడ్డు, పార్కు జంక్షన్ మీదుగా పురవీధుల గుండా జరిగిన ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, భక్తులకు ఆ ప్రసాదాన్ని పంచారు.అంగరంగ వైభోగంగా జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవకమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మి నాయుడు, ఆలయ ప్రతినిధులు కొణతాల మురళీకృష్ణ, పి.వి.రమణ, కొణతాల ప్రసాద్, దాడి కృష్ణ, పెంటకోట జగది, సూరిశెట్టి నర్సింగరావు, బుద్ధ భూలోకనాయుడు, కొణతాల కృష్ణంరాజు, కాంద్రేగుల శ్రీను, కేఎం నాయుడు, పొలిమేర శ్రీను, పెంటకోట సన్యాశినాయ్డు, గండేపల్లి మురళీ, దొడ్డి భోగేషు, బుద్ధ సంతోష్, పెంటకోట సత్యనారాయణ, పిల్లా సత్యనారాయణ, పెంటకోట లక్ష్మీనారాయణ, మళ్ళ రాజు, కొణతాల లోకేష్, పొలమరశెట్టి సూర్య, దొడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# శంబర జాతర ఏర్పాట్లు భేష్.. రహదారి సౌకర్యాలు తుస్.?

● శంబరకు రహదారులన్నీ గోతులమయమే.? ● రహదారి గోతులు పూడ్చకపోతే రాకపోకలకు ఇబ్బందే
● రోడ్లు ఇలాగే ఉంటే జాతరలో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు.? ● శంబరలో జోరుగా సాగుతున్న జాతర ఏర్పాట్లు
● చదురు గుడి, వనం గుడి వద్ద సుందరంగా చలువ పందిరి ఏర్పాటు ● యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్న నిర్మాణాలు
● జాతరకు మూడు రోజులు మాత్రమే గడువు



**మక్కువ , జనవరి 22 , మేజర్ న్యూస్ :-** మరి కొన్ని రోజుల్లో రాష్ట్ర గిరిజన జాతర జరగబోతున్న శంబర గ్రామంలో ఏర్పాటు భేష్...గా ఉన్నప్పటికీ , జాతర జరిగే శంబర గ్రామానికి చేరుకునే రహదారి సౌకర్యాలు తుస్..? మనడంతో శంబర చేరుకునే రహదారులపై " సూర్య " దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.!

రాష్ట్ర గిరిజన జాతరగా అవతరించిన ఉత్తరాంధ్రుల కల్పవల్లి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర తేదీలు సమీపిస్తున్నాయి. జాతర కు కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉంది. జాతరకు ప్రధాన వేదిక అయిన శంబర గ్రామంలో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. దావదాయ శాఖ ఆధ్వర్యంలో చదురు గుడి , వనం గుడిల వద్ద ఇప్పటికే క్యూ లైన్ లో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. చదురు గుడి వద్ద ఏర్పాటు చేస్తున్న చలువ పందిరి అతి సుందరంగా ఏర్పాటు చేయడంతో భక్తులను ఆకర్షిస్తుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఏర్పాటు చేస్తున్న చదురు గుడి వద్ద ఏర్పాటు చేస్తున్న చలువ పందిరి ఆకర్షణీయంగా దర్శనమిస్తుంది. ఇక గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణాలు దాదాపు



చివరి దశకు చేరుకున్నాయి. మంత్రి గుమ్మడి సంధ్యారాణి పుణ్యమంటూ గ్రామంలో మునుపెన్నడు లేని విధంగా ఈ ఏడాది జాతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జాతరకు వచ్చే భక్తుల సంఖ్య కూడా గతం కంటే పెరగవచ్చు అన్న అంచనాలు వేస్తున్నారు. గ్రామంలో జాతర అభివృద్ధి పనులు ఘనంగా ఉన్నప్పటికీ , జాతరకు వేదికైనా శంబర గ్రామానికి చేరుకునే రహదారులన్నీ (సాలూరు - శంబర మినహా ) గోతులతో దర్శనమిస్తున్నాయి. ఇటు సాలూరు - మక్కువ అటు బొబ్బిలి - మక్కువ , అలాగే చిన బోగిలి - మక్కువ మధ్య గల రోడ్లన్నీ శిథిలమై గోతులుగా దర్శనమిస్తున్నాయి. వాహనాలు మునిగిపోయేయంతగా గోతులు తయారయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణాలు చేపట్టినప్పటికీ



నిధుల మంజూరు లేమితో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. నూతనంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ రహదారుల పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యంలో రహదారులన్నీ ప్రయాణానికి పనికిరాని విధంగా గోతులుగా మారాయి. ఈ రోడ్లపై ప్రయాణించేటప్పుడు గోతులు లేని రోడ్డు కనబడడం గగనమైపోయింది. ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఈనెల 27 , 28, 29 వ తేదీల్లో జరగనున్న సంగతి అందరికీ తెలిసిందే. కనీసం జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు సౌలభ్యంగా ఉండేందుకైనా రోడ్డు మరమ్మతులు చేపడతారని పలువురు ఆశించారు. కానీ జాతరకు పట్టుమని మూడు రోజులే గడువు ఉండడంతో ఇంతవరకు రోడ్ల మరమ్మతులపై అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ప్రయాణికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. జాతర జరిగే శంబర గ్రామం చేరుకోవాలంటే అధిక శాతం వాహనాలు మక్కువ మీదనే రాకపోకలు సాగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మక్కువ చేరుకునేందుకు పార్వతీపురం , బొబ్బిలి , సాలూరు చుట్టుపక్కల పట్టణాల నుండి చేరుకునే రహదారులు పూర్తిగా శిథిలమైపోయాయి. దీంతో జాతరకు వచ్చే వాహనదారులు ఇబ్బందులు గురికాక తప్పదు. రోడ్ల పరిస్థితులు గమనిస్తే ప్రమాదాలకు గురైన ఆశ్చర్యపడక్కర్లేదు. అధికారి యంత్రం నేటికైన స్పందించి రోడ్లకు తాత్కాలిక మరమ్మతులైన చేపడితే బాగుంటుంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదర్శ పంచాయతీ చేయడమే లక్ష్యం కావాలి

**పూసపాటిరేగ, జనవరి 22 మేజర్ న్యూస్ :** జిల్లాలోనే కొప్పెర్ల పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని సర్పంచ్ శంఖాబత్తుల సత్తిబాబు అన్నారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పంచాయతీ గ్రామ సభ కొప్పెర్ల గ్రామ సచివాలయ కార్యాలయంలో సర్పంచ్ సత్తిబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్తిబాబు మాట్లాడుతూ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా, ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని సర్పంచ్ సత్తిబాబు స్పష్టం చేశారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించేందుకు కష్టతరంగా మారినందున ప్లాస్టిక్



సంచలతో పూల కుండీలను తయారు చేసే కుటీర పరిశ్రమను పంచాయతీ పరిధిలోనే నెలకొల్పినట్లు తెలిపారు. ప్లాస్టిక్ సంచులు గ్లాసులను కుటీర పరిశ్రమకు అందజేస్తే వాటి ద్వారా కిలోకి ఎనిమిది రూపాయలు చొప్పున కొనుగోలు చేసి కొంత ఆదాయం కూడా సమకూరితోందన్నారు.. పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలకు రూ. 1.30 కోట్లు వెచ్చించి నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.అదేవిధంగా రక్షిత మంచినీటి పథకాలతో పాటు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా కొత్త జలాలను అందిస్తున్న విషయాన్ని సర్పంచు గ్రామ సభలో వివరించారు. ఎస్డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా తడి పొడి చెత్తలోన సేకరించి పంచాయతీ అవసరాలకే ఉపయోగపడేలా ఎరువులను తయారు చేస్తున్న విషయాన్ని వివరించారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ప్రజలు సహకరిస్తేనే ఆశించిన ఫలితాలు లభిస్తాయి అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజారావు, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### ఎస్.ఐ.అమ్మన్న రావు



**సీతంపేట జనవరి 22 మేజర్ న్యూస్ :** టూవీలర్ యజమానులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు హితవు పలికారు. బుధవారం సీతంపేట దోనుబాయ్ జంక్షన్ వద్ద సంకల్పం లో భాగంగా చైతన్య సదస్సునిర్వహించారు. ఇటీవల హెల్మెట్ లేక చాలామంది రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు మీదకు తెచ్చు కుంటున్నారని ఎస్ ఐ గుర్తు చేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాధన్నారు. ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని అస్త్రం తయారీ పై రైతులుకి అవగాహన

**బాడంగి, జనవరి 22, మేజర్ న్యూస్:** బాడంగి గ్రామం లోని రైతు మరడాన పోలీసు యొక్క పంట పొలంలో పిచికారి చేయడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం అగ్ని అస్త్రం తయారు చేసారు తయారు చేయు విధానం ఆవు మూత్రం 10 లీటర్లు, వేపాకులు 5 కేజీలు, పచ్చిమిరపకాయలు పేస్టు కేజీ, వెల్లుల్లిపాయలు అరకేజీ పేస్ట్, పొగాకు



కాడలు రెండు కేజీలు, అన్నీ కలిపి ఐదు పొంగులు వచ్చినంతవరకు మరగ పెట్టాలి ఆ విధంగా అగ్ని అస్త్రం తయారవుతుంది ఇది మూడు నెలలు వరకు నిల్వ ఉంటుంది దీనిని 6 లీటర్లు అగ్ని అస్త్రం 200 లీటర్ల నీరు లో కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి. దీని వల్ల ఉపయోగాలు ఆకు మడత పురుగు, కాండం తొలిచే పురుగు, కాయ తులచే పురుగు, వేరు పురుగులు నివారణకు ఉపయోగపడుతుంది అని ఆయన ఆ గ్రామ రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయనతో ఐ సి ఆర్ పి టి రామలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధ్యక్షున్ని అభినందించిన యంపి కలిశెట్టి

### సిరిపురం ను కలసిన విజయనగరం బీజేపీ నేతలు

**కొత్తూరు జనవరి 22(మేజర్ న్యూస్) :** శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుని నియామకమైన సిరిపురం తెజేశ్వరరావును దేశం పార్టీ కి చెందిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సిరిపురం స్వగృహం లో అభినందించారు.యంపి కలిశెట్టి మిత్రుడైన సిరిపురం జిల్లా బీజేపీ అధ్యక్ష భాధ్యతలు చేపట్టిందుకు సంతోషంగా ఉందని పేదప్రజల కు సేవలు అందించి బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తన మిత్రుడు జిల్లా భాధ్యతలు చేపట్టిందుకు చాలా సంతోషంగా ఉండన్నారు. సిరిపురం కు పుష్పగుచ్చం ఇచ్చి దుస్సాలువ కప్పి సన్మానించారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల అసెంబ్లీ కన్వీనర్, బూర్లె శ్రీధర్ , గజపతినగరం అసెంబ్లీ కన్వీనర్ దుర్గాప్రసాద్, చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాస్, విజయనగరం జిల్లా కార్యదర్శి మజ్జి రమేష్ లు సిరిపురంను కలసి అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి నుండి ఆర్ధిక సహాయం

**కొత్తూరు జనవరి 22(మేజర్ న్యూస్):** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామా నికి చెందిన పిన్నింటి లక్ష్మణరావు అనేవ్యక్తి గత కొంత కాలం నుండి కిడ్నీవ్యాధితో బాధ పడుతుండ డంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసాడు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిపార్స్ మేరకు రెండు లక్షల రూపాయలు వైద్య ఖర్చులు కోసం ముఖ్యమంత్రి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయం జారీ చేసిన సియం రిలీఫ్ (యల్ ఓ సి ) పత్రాలను ఆయన క్యాంపు కార్యలయం లో లక్ష్మణరావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబస్తులకు చెందిన వారు ఇటువంటి ఆర్ధిక స్తోమత లేనివారు ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరకాస్తు చేసుకొంటే తగిన ఆర్ధికసహాయం అందజేస్తారని అన్నారు. సియం రిలీఫ్ పండ్ ద్వారా ఉదారంగా కూటమి ప్రభుత్వం సహాయం చేస్తుందని స్పష్టం చేశారు. మండల పరిషత్ నేత మండల దేశం నాయకులు లోతు గెడ్డ తులసీ వర ప్రసాదరావు, సీనియర్ దేశం నేత తనయుడు మాజీ సర్పంచ్ ఆగతముడి అరుణ్ కుమార్ ,కుంటి భద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంబరలో దోమల నివారణకు ఏఎల్వో స్ప్రేయింగ్

**మక్కువ, జనవరి 22, మేజర్ న్యూస్ :-** రానున్న శంబర జాతరను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో యాంటీ లార్వా ఆపరేషన్ స్ప్రేయింగ్ పనులు శంబర పిహెచ్సి ఆధ్వర్యంలో బుధవారం



నాడు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలో గల మురికి కాలువల్లో దోమల నివారణ చర్యలో భాగంగా యాంటీ ఆపరేషన్ చేపడుతున్నట్టు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ , రమ్య సాయి తెలిపారు. కాలవల్లో కూడికలు తొలగించినవల్ల దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు వారి సందర్భంగా వివరించారు. జాతర సమీపిస్తుండడంతో ప్రజా ఆరోగ్య చర్యలో భాగంగా దోమల నివారణ చర్యలు చేపట్టేందుకు గ్రామంతా రెండు రోజులపాటు యాంటీ లార్వా స్ప్రింగ్ చేపట్టనున్నమని వారు తెలిపారు. తదుపరి జాతర అనంతరం కూడా దోమల నివారణ చర్యలు చేపట్టేందుకు యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేపట్టనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది , గ్రామ ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మక్కువ పాఠశాలల్లో సామాజిక తనిఖీలు



**మక్కువ , జనవరి 22 , మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన మక్కువలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు మండల ప్రజా పరిషత్ పాఠశాలలో రాష్ట్రస్థాయి సామాజిక బృందం బుధవారంనాడు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు ఎస్ ఆర్ పి , బి దాసు , డి ఆర్ పి , ఎస్ వెంకటేశ్వర్లు , ఎస్ పోతురాజు ఆధ్వర్యంలో జరిగాయి.పాఠశాల లో మధ్యాహ్నం భోజనం నిర్వహణ తీరు , తరగతి గదులు, రికార్డ్స్,మౌలిక సదుపాయాలు, లైబ్రరీ, ల్యాబ్, స్పోర్ట్స్ మెటీరియల్, కిచెన్ గార్డెన్ నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే విద్యార్థి ని విద్యార్థులతో సంబందించిన సమస్య ల పైన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఆధార్ నమోదు తప్పనిసరి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, జనవరి 22, మేజర్ న్యూస్:** 0 నుండి 6 సంవత్సారాలు వయస్సు లోపు పిల్లలందరూ ఆధార్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారంగా చిన్నారులంతా ఆధార్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని భవిష్యత్తులో సంక్షేమ పథకాలు విద్యార్థులు చదువులు ఉద్యోగాలు తదితర అన్నింటికీ కూడా ఆధార్ ముఖ్యమైనదిని కావున చిన్నారులు తల్లిదండ్రులు దీనిని దృష్టిలో పెట్టుకొని ఇంకా ఆధార్ నమోదు చేసుకోలేని చిన్నపిల్లలు ఎవరైనా ఉంటే తప్పని సరిగా వారి చేత ఆధార్ నమోదు చేయించాలని ఆయన అన్నారు 0 నుంచి 6 సంవత్సరాలు మధ్య వయస్సు ఉన్నా పిల్లలు మన మండలం లో 402 మంది ఉన్నారని వారిలో0 నుండి 6 నెలలు మధ్య 164 మంది7నెలలు నుండి 3 సంవత్సరాలు మధ్య 222 మంది ,3 సంవత్సరాలు నుండి 6 సంవత్సరాలు మధ్య 16 మంది ఉన్నారని కావునా దీనికోసం మండలంలోని గజరాయిని వలస గ్రామంలో ఆధార్ కేంద్రం ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు అంతేకాకుండా మండలంలో ఏదైనా గ్రామపంచాయతీలో ఆధార్ నమోదు చేసుకోకుండా ఎక్కువమంది చిన్నపిల్లలు ఉండి ఉంటే వారి సౌలభ్యం కోసం అదే గ్రామంలో ఆధార్ కేంద్రం ను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## పచ్చని పంట పొలాల్లా గ్రామాలు పచ్చగా ఉండాలి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, జనవరి 22,మేజర్ న్యూస్:** గ్రామాల్లో పంటలు ఏ విధంగా పచ్చగా ఉంటాయో అదేవిధంగా గ్రామాలు కూడా పచ్చగా ఉండాలని విద్యా తోనే విద్యార్థులు అందరికీ బంగారు భవిష్యత్తు అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన పూడివలస గ్రామం లో నిర్వహించిన గ్రామ సభ, మహిళా సభ, బాలల సభ ల లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలో వచ్చే కలుపు మొక్కలు ఏ విధంగా అయితే ఎప్పటికప్పుడు రైతులు ఏరుపారేస్తారో అదే విధంగా గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలకు అనారోగ్యకారణమైనటువంటి ఇంటి పరిసరాలలో ఉన్న చెత్తను కాలువలో ఉన్నా చెత్తను ఎప్పటికప్పుడు పూడికతీత లు తీసేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానికోసం అధికారులకు గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు సహకరించాలని అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు గ్రామాలు అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తున్నాయని వాటిని మండలంలోని అన్ని



గ్రామాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు గ్రామం లో అంగన్వాడీ కేంద్రాలు మరియు ఎంపీపీ స్కూల్ సందర్శించి పరిశీలించారు విద్యార్థులకు విద్యా ఎంత ఉన్నతమైనదో తెలియపరిచారు గ్రామమంతా పరిశీలించారు శానిటేషన్ కార్యక్రమం లు స్వచ్ఛ ఆంధ్ర స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం లు పై రివ్యూ చేసి పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారుఈ కార్యక్రమం లో ఆయనతోపాటుపూడి వలస గ్రామ సర్పంచ్ రెడ్డి తిరుపతి నాయుడు సచివాలయం సిబ్బంది వార్డ్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పొలం పిలుస్తుంది నిర్వహించిన ఏ ఓ

**లక్కవరపుకోట, జనవరి 22,మేజర్ న్యూస్:** మండలములోని పలుగ్రామాలలో మండల వ్యవసాయ అధికారిని స్వాతి కుమారి ఆధ్వర్యములో ఎ పొలంపిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా భీమాలి, గేదెలవాణిపాలెం గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించారు ఇందులో భాగంగా మినుములు పెసలు లో యాజమాన్య పద్ధతులు



గురించి రైతులకు వివరించటం జరిగింది. రబీ లో వేసిన అన్ని వ్యవసాయ మరియు ఉద్యానవన పంటలకు క్రాప్ బుకింగ్ అందరు చేసుకోవాలి రైతులు ఈ కె వై సి కూడా రైతులు చేసుకోవాలి అని తెలిపారు అలాగే రైతులు తమ దగ్గర ఉన్నా ధాన్యం ను రైతుసేవ కేంద్రాలు ద్వారా అమ్ముకోవాలి అనుకుంటే గ రైతు సేవ కేంద్రాలు లో ఉన్నా పీ ఎస్ ఏ సిబ్బంది ద్వారా మిల్లు లకు ఇవ్వాలి అని రైతులు కు తెలియ్యచేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏ డి ఏ ఎల్ విజయ ఇతర అధికారులు పాల్గొన్నారు .

## పాలకొండ వెంకటరాయుడు కోనేరుకి మాహార్ధశ

**పాలకొండ, జనవరి 22,మేజర్ న్యూస్** నగర పంచాయతీ పరిధిలో వున్న వెంకటరాయుడు కోనేరు కు అభివృద్ధి చేస్తానని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తెలిపారు. బుధవారం పాలకొండ విచ్చేసిన ఆయన వెంకట రాయుడు కోనేరు ను పరిశీలిం చారు. పాలకొండ దశాబ్ద కాలంగా ఉన్న వెంకట రాయుడు కోనేరు నిధులు ఇస్తానని సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ అన్నారు.
వెంకట్ రాయుడు కోనేరు దగ్గరికి చేరుకొని చుట్టుపక్కల వాల్ బోటు షికార్ సుందరంగా ఏర్పాటుకు ఎస్టిమేషన్ వేయమని పంచాయతీ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు.పాలకొండ ను అభివృద్ధి పథంలో నడిపించడానికి పాలకొండ నగర పంచాయతీ వార్డ్ కౌన్సిలర్స్ చైర్మన్ మేమందరం సిద్ధంగా ఉన్నామని సుడా చైర్మన్ రవికుమార్ కు తెలిపారు ఈ కార్యక్రమం లో కమీషనర్ సామంచి సర్వేశ్వర రావు, కౌన్సిలర్లు వెలమల మన్మధ రావు కోరికాన గంగునాయుడు, కోడెం విజయ కుమార్, గంట సంతోష్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం

**బాడంగి, జనవరి 22,మేజర్ న్యూస్:**



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నేడు (గురువారం) రెండవ విడత ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం ను నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం లో వాలంటరీ టీచర్స్,మరియు మండల స్థాయి అధికారులు ఐనా సిడిపిఓ రాజ్యలక్ష్మి,ఎంఎ ఓ శిరీష,వెలుగు ఏపీఎం రత్న కుమార్, మండలంలోని అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులంతా ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన అన్నారు.

## ఢీకొన్న రెండు లారీలు.. భారీగా నిలిచిన వాహనాలు

### పోలీసులు చొరవతో ట్రాఫిక్ క్లియర్



**బొబ్బిలిరూరల్, జనవరి 22: మేజర్ న్యూస్:**

ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొనడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయింది. ఈ మేరకు పోలీసులు అందించిన సమాచారం మేరకు బుధవారం ఉదయం బొబ్బిలి మండలం గొర్ల సీతారాంపురం వద్ద బుధవారం తెల్లవారుజాము మూడు గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రోత్ సెంటర్ నుంచి రాంబద్రపురం వరకు ట్రాఫిక్ స్తంభించింది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. స్వల్ప గాయాలతో డ్రైవర్, క్లీనర్ బయటపడ్డారు. కానీ అంతర్ రాష్ట్ర రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం రెండు భారీ క్రేన్ లో సహాయంతో వాహనాలు ను తరలించడానికి చర్యలు చేపట్టారు. బొబ్బిలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి కృషి చేస్తున్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**ఆమదాలవలస, జనవరి 22, మేజర్ న్యూస్**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం తెలిపారు.



ఆమదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రం వద్ద న్యూ శ్రీకాకుళం బ్లడ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, యువత హాజరుకావాలని సూచించారు. రక్తం దానం చేయడం వలన ఆపదలో ఉన్న వారిని ఆదుకు నేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఒకరు చేసే రక్తదానం వలన నలుగురు ప్రాణాలను కాపాడవచ్చునని చెప్పారు. రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## బదిలీ డిఎస్పీ శ్రీనివాసరావుకు ఘణ సన్మానం

### పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జనవరి 22: మేజర్ న్యూస్:**

బొబ్బిలి నుండి నర్సీపట్నం బదిలీపై వెళ్లిన డిఎస్పి పి శ్రీనివాసరావు ను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఘనంగా సన్మానించారు. ఈ మేరకు బొబ్బిలి సూర్యా రెసిడెన్సీ లో బదిలీ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరావు దంపతులు నూతన డిఎస్పీ భవ్య, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ భవ్య రెడ్డి ని కలిసిన ఎంపిడిఓ రవికుమార్

**బొబ్బిలిరూరల్, జనవరి 22:మేజర్ న్యూస్:**

బొబ్బిలి లో నూతనంగా బాధ్యత లు చేపట్టిన డిఎస్పీ భవ్య రెడ్డి ని ఎంపిడిఓ పి రవికుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు డిఎస్పీ మేడం కి అభినందనలు తెలిపారు.ఈయనతో పాటు ఎంతో అప్పారావు ఉన్నారు.



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్

### - వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గొండు శంకర్ - ప్రజా గ్రీవెన్స్ కు వినతుల వెల్లువ



**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్ న్యూస్:**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గార, శ్రీకాకుళం రూరల్ మండల ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ బుధవారం నిర్వహించారు. ప్రజా దర్బార్ లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే రోజులో వేలాదిగా గ్రామసభలు నిర్వహించి పల్లెల్లోని సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపనలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొనే దిశగా కొనసాగుతామన్నారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి వేలాదిగా వినతులు వస్తుండడం చూస్తుంటే గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య ధోరణి కి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. గ్రామ స్వరాజ్య పాలన కోసం గాంధీజీ కలలు కన్నా ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గార మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఎన్సి కేకేఆర్ మధ్య ఒప్పందంకి ఎన్ హెచ్ఏఐ గ్రీన్ సిగ్నల్

**విశాఖపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్ :-**

బుందేల్‌ఖండ్, ఖజురహో రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించి రెండు అనుబంధ సంస్థల్లో (ఎస్‌పీవీ) తనకున్న 100 శాతం వాటాలను కేకేఆర్ దన్నుగలహైవేస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ట్రస్టునకు బదలాయించేందుకుమౌలిక సదుపాయాల సంస్థ పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్‌నకు ఎన్ హెచ్ ఎ ఐ నుండి సూత్రప్రాయ అనుమతులు లభించాయని లావాదేవీకి సంబంధించిన ముందస్తు నిబంధనలను (సీపీ) పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్ పూర్తి చేసే ప్రక్రియలో ఉన్న నేపథ్యంలో 2025 మార్చి 31 నాటికి పీఎన్‌సీ–కేకేఆర్ డీల్ పూర్తయ్యే దిశగా ముందుకు సాగుతోందని . హైవే అథారిటీల నుండి యాజమాన్య మార్పునకు అనుమతులు అలాగే ప్రాజెక్టు రుణదాతల నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్లను పొందడమనేది డీల్‌లో కీలకమైన సీపీల్లో ఒకటని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. దానికి అనుగుణంగానే 8 అసెట్ల యాజమాన్య మార్పునకు సంబంధించి ఎన్‌హెచ్‌ఏఐ నుండి పీఎన్‌సీఅనుమతులు పొందిందని, మరో 2 అసెట్లకు 2025 జనవరి కల్లా అనుమతులు రావచ్చని అంచనాలు ఉన్నాయని, అలాగే చాలా మటుకు రుణదాతల నుంచి కూడా ఎన్‌వోసీలు లభించాయని వివరించారు. నవంబర్ మరియు జనవరి మధ్య స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారం ప్రకారం జనవరి 20 నాటికి, ఎన్‌హెచ్‌ఏఐ నుండి ఈ కింది ఎనిమిది హైవే అసెట్స్‌కి పీఎన్‌సీ అనుమతులను పొందిందని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్ న్యూస్:**

జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన కేసు వివరాలు వెల్లడించిన శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి.హెచ్ వివేకానంద, శ్రీకాకుళం జిల్లా, జె.ఆర్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఫిర్యాధి అయిన వెలదుటీ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు కాబడిన పోక్సో కేసులో



నిందితుడుని మధ్యవర్తుల సమక్షంలో బంటుపల్లి గ్రామం, రణస్థలం మండలం వద్ద జె.ఆర్.పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.చిరంజీవి తన సిబ్బందితో నిందితుడుని అదుపులో తీసుకొని అరెస్టు చేసినట్లు, కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరుస్తున్నట్లు శ్రీకాకుళం సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు యొక్క పూర్వపరాలను డీఎస్పీ సిహెచ్ వివేకానంద గారు వెల్లడించారు.

## జనవరి 29న జీఈవో ఎక్సలెన్స్ అవార్డ్స్

**- వివిధ రంగాల్లో ప్రతిభగలవారి గుర్తింపే ధ్యేయం**
**- ప్రతిభగల విద్యార్థులకు, సేవకులకు ఘన సత్కారం**
**- జీఈవో అధ్యక్షులు సద్గుణ**



**నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్:**

వివిధ రంగాల్లో ప్రతిభ గలవారికి గుర్తింపే ధ్యేయంగా, జనవరి 29న స్థానిక వీఎన్.బి కళ్యాణమండపంలో జీఈవో ఎక్సలెన్స్ అవార్డ్స్ ను అందిస్తామని జీఈవో (గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజషన్) అధ్యక్షులు జీఈవో సద్గుణ బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో అన్నారు. జీఈవో ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎంతోమంది పేద విద్యార్థులను చదివిస్తున్న విషయం విదితమే, అంతే కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్విరామంగా చేస్తుండటం గొప్పవిషయం. ఇదిలా ఉండగా అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తమప్రతిభగల విద్యార్దులు, సంఘ సేవకులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వివిధరంగాల్లో ప్రతిభగలవారు, సామాజిక సేవలు తదితరులను గుర్తించి ఘన సత్కారం చేస్తామని, ముఖ్యంగా సేవకులకు గుర్తింపు నివ్వటమే ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి, నరసన్నపేట అధికారులతో పాటు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటాయన్నారు. ప్రతి సంవత్సరం జీఈవో ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మరిన్ని వివరాలకు జీఈవో ఆర్గనైజషన్ ను o919492143264 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట పట్టణ ప్రముఖులు ఉన్న వెంకటేశ్వర రావు (పెద్ద బాబు) అధ్యక్షుల్ను జీఈవో సద్గుణతోపాటు, ఉపాధ్యక్షులు స్వరూప్, ఉర్లం. శివతేజ, నరసన్నపేట సభ్యులు ఎం. సుధాకర్ , సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి



**సారవకోట, జనవరి 22, మేజర్ న్యూస్**

10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని డీఈవో తిరుమల చైతన్య బుధవారం హెచ్ఎం లకు ఆదేశించారు 117 జీవో ప్రాప్తికి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం 60 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మోడల్ పాఠశాలల గా నిర్వహిస్తారని తెలిపారు ఐదుగురు ఉపాధ్యాయులు నియమిస్తారని సారవకోట మండలంలో 19 పాఠశాలలను గుర్తించడమైనట్లు ఈ వర్క్ షాప్ ను డిఇఓ పరిశీలించడమైనది సారవకోట అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లు హెచ్ఎం లతో ఈ జీవోపై చర్చించారు ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ తో చర్చించారు విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు రాబెట్టారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రామకృష్ణ రామారావు ఎంఈఓ ఎంవి రమణ పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై డ్రోన్లు

### -చీమలవలసలో పొలం పిలుస్తుంది - అపరాలలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

### - ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు



**ఆమదాలవలస రూరల్, జనవరి 22, మేజర్ న్యూస్**

రాష్ట్ర కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్లు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం చీమలవలస రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. సస్య రక్షణతో అపరాల పంటలలో అధిక దిగుబడిని పొందవచ్చునన్నారు అన్నారు.

రబీ కాలంలో పండించే అపరాల పంటలకు ఆశించే వివిధ రకాల చీడ పీడలు తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన చర్యల పై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అపరాల పంటలను ఆశించే వైరస్ తెగుళ్ళు, పల్లాకు తెగులు, మొవ్వ కుళ్ళు తెగులు, బొబ్బర తెగుళ్లను నివారించడానికి సమగ్ర సస్య చర్యలు పాటించాలన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా రైతులకు 80 శాతం సబ్సిడీ పై కిసాన్ డ్రోన్స్ అందిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ ఖరీదు 10 లక్షల రూపాయలు ఉండగా సబ్సిడీ 8 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు వివరాలను నమోదు చేయించుకోవాలని అన్నారు. అనంతరం డ్రోన్ వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సనపల చెల్లంనాయుడు, ఏఈఓ రమణ, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ గౌతమి, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన

**బొబ్బిలి, జనవరి 22: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండలం గొంగాడవలస గ్రామానికి చెందిన శ్రీ గొంగాడ అప్పారావు అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే.ఈ విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో, సీఎం సహాయనిధి నుంచి రూ25,000/– ల ఆర్థిక



సహాయం ను బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే బేబినాయన కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ఈఆర్

**రణస్థలం, జనవరి 23, మేజర్ న్యూస్:**

రణస్థలం మండలం కోస్ట గ్రామం వద్ద ఎన్ హెచ్ 16 కి ఆనుకొని నిర్మిస్తున్న శ్రీ శ్రీ రాధా గోకులానంద ఆశ్రమంలో ఫిబ్రవరి, 3వ తేదీ నుండి



7వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సందర్భంగా ఈ మహత్తర కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర అతిరథ మహారథులు మరియు దేశ నలుమూలల నుండి సాధు మహానుభావులు, వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను విజయనగరం పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్ ఐటీ కమ్యూనికేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- పాతర్లపల్లి హైస్కూల్ లో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ఆకస్మిక తనిఖీ**



**రణస్థలం, జనవరి 23, మేజర్ న్యూస్:**

రణస్థలం మండలం పాతర్లపల్లి హైస్కూల్ ను బుధవారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలనివిద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

## శరవేగంగా రథసప్తమి ఉత్సవాల ఏర్పాట్లు

### రథసప్తమి ఉత్సవాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, జనవరి 22, మేజర్ న్యూస్**

రథసప్తమి ఉత్సవాల పనులను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రథసప్తమి ఉత్సవాలు రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బుధవారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఇంద్ర పుష్కరిణి పరిసరాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో భద్రాజి, మున్సిపల్ ఎం ఈ దక్షిణామూర్తి, ఎండోమెంట్ సర్వేర్ దుర్గాప్రసాద్, ఎండోమెంట్ జేఈ టీ చందన, మున్సిపల్ సర్వేర్ జి అప్పారావు స్థానిక తెదేపా నాయకులు ఉంగటి రమణమూర్తి, కాంట్రాక్టర్ ఉంగటి పాపారావు, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కర్రలతో దాడి చేసినా ఘటనలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**బాడంగి, జనవరి 22, మేజర్ న్యూస్:**

మండలంలోని డొంకిని వలస ఎత్తు బ్రిడ్జి సమీపములో గల వైన్ షాపు దగ్గరలో ఉన్న పాన్ షాప్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన ఘర్షణలో డొంకిని వలస గ్రామానికి చెందిన వడ్డీ సురేష్, వడ్డీ మధు లపై కర్రలతో దాడి చేసిన పెద్దపల్లి గ్రామానికి చెందిన ఆవు నరసింగరావు ఆవు వరప్రసాద్ రామభద్రపురం కి చెందిన సారిక మోహన్ సాలూరు కు చెందిన బెవర గణేష్ లపై గాయపడిన బాధితుడు వడ్డీ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఎస్సై జే తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు గాయపడిన మధు స్థానిక సిహెచ్ లో చికిత్స పొందగా సురేష్ మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అని ఎస్ఐ తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ



సారవకోట, జనవరి 22, మేజర్ న్యూస్

కిన్నెర వాడ మాజీ సర్పంచ్ బండి అప్పయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టిడిపి పార్టీ యువ నాయకులు చిన్నాల వెంకట సత్యనారాయణ నివాళులు అర్పించి బుధవారం పరామర్శించారు ఏ పరామర్శలో ఈయనతో పాటు స్థానికులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మాణాలు చేయని పట్టాలను రద్దు చేస్తాం

### తాసిల్దార్ ఆకుల. సులోసరాణి



రామభద్రపురం, జనవరి 22, మేజర్ న్యూస్

గత ప్రభుత్వం హయంలో ఇల్లునిర్మాణాల కోసం ప్రభుత్వం నుండి పట్టాల పొందిన ప్రతిలబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని లేని యెడల ఆ యొక్క పట్టాలను రద్దు చేస్తామని తాసిల్దార్ ఆకుల సులోసన రాణి హెచ్చరించారు బుధవారం ఉదయం ఎస్ చింతలవలసగ్రామంలో ఇల్లు స్థలాలను ఆమె పరిశీలించారు ఇప్పటివరకు 71 మంది లబ్ధిదారులుఇల్లు నిర్మాణాలు చేపట్టినందున వారికి నోటీసులు ఇచ్చి ఈ నెలాఖరులోపుల ఎటువంటి నిర్మాణాలు జరగబోయినచో సదర పట్టాలను రద్దుపరిచి పట్టాలో ఉన్న నిబంధన ప్రకారం ఇచ్చిన పట్టా ప్రాప్తి ఆరు నెలల లోపు ఎటువంటి నిర్మాణం చేపట్టకపోతే చదర ఇంటిపట్టాను ప్రభుత్వం ప్రొద్దుపరుచుతుందని అన్నారు ఈ సమస్యలు సోమపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి చౌక్కోపు అప్పలనాయుడ మర్రి వలసశ్రీను విఆర్ఓమూడడ్ల రామకృష్ణ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కవ్యక్తికి ఆధార్ కార్డు నమోదు కావాలి

### ఎంపిడిఓ గీతాంజలి



సీతంపేట జనవరి 22మేజర్ న్యూస్

ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు నమోదు చేయి ంచు కోవాలని ఎంపిడిఓ గీతాంజలి అన్నారు. సీతంపేట మండలంలోని ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుఅదన్నారు బుధవారం మండ గ్రామపంచాయతీలో ఆధార్ కార్డు నమోదు కాని చిన్నపిల్లలకు ఆధార్ నమోదు చేయ డా న్ని ఆమె పరిశీలించారు.ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా లింక్ చేయించుకోవడం కొరకు ప్రత్యేకంగా తెలపడం జరిగిందన్నారు. హౌస్ హోల్డ్ వివరాల జాబితాలో పేర్లు లేని వారు తప్పనిసరిగా సచివాలయం వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఆధార్ ఆపరేటర్ శ్వేత, పంచాయితీ కార్యదర్శి ఉమా మహేష్, రాజ్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సంధ్య, మహిళా పోలీస్ రాజేశ్వరి గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు ఆధార్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టండి

### ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు



టెక్కలి, జనవరి 22, మేజర్ న్యూస్

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండీ నర్సింగరావు అన్నారు. ఇటీవలే పాతపట్నం సీనియర్ రిపోర్టర్ పెద్దింటి తిరుపతిరావు పై దాడి జరిగిన నేపథ్యంలో బుధవారం డీఎస్పీ డిఎస్ఆర్ విఎస్ఎన్ మూర్తికి ఏపీయూడబ్ల్యూజే సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జర్నలిస్టుల పై ఎక్కడో ఒకచోట తరచూ దాడులు జరుగుతున్నాయని తెలిపారు. నిజాలను ప్రజలకి తెలియపరిస్తే తప్పు అంటూ కొంతమంది జర్నలిస్టులపై దాడులకి పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి కోరారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో సెక్రెటరీ నర్సిపురం శేఖర్, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఉన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్ గ్రామసభ..

నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్:

నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామ సభను ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ తనిఖీ అధికారులు సురేష్, రామారావు గత సంవత్సరం చేపట్టిన పనులు వివరాలు, వేతన దారులకు అందిన వేతనాలు వివరాలు వివరించారు. దీనిలో భాగంగా వేతన దారుల నుండి సమాధానాలు గ్రామ సభ స్వీకరించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులను 2005వ సంవత్సరంలో ప్రవేశపెట్టి బడుగు బలహీనవర్గాల ప్రజలకు జీవన భృతి కల్పించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలను స్మరిస్తూ పార్టీలకు అతీతంగా పేదల అభ్యున్నతికి కృషి చేసిన ప్రధాని అని అన్నారు. సభ నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరము గ్రామసభను ఉద్దేశించి ప్రసంగించిన ఉప సర్పంచ్ కృష్ణబాబు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపశిల్పి మన్మోహన్ సింగ్ పేద ప్రజల కనీస జీవనవసరాలు తీర్చేందుకు కృషి చేశారని, ఉపాధి హామీ పని దినాలు పెంచవలసిన అవసరం ఉందని, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు నూతనంగా జాబు కార్డులు అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

వేతనదారులందరూ గరిష్ట వేతనం పొందేందుకు ఉపాధి హామీ పనిని ఉపయోగించుకోవాలని అన్నారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు జామి



వెంకట్రావు ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని, భావితరాల జీవ అవసరాలకు, ప్రకృతి పరిరక్షణకు మొక్కలు అత్యవసరమని, మొక్కలను నాటడంతోనే బాధ్యత తీరిపోదని వాటిని సంరక్షించాలని, ఆ బాధ్యతను అధికారులు వేతనదారులు బాధ్యతాయుతంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో ద్రాక్షాయిని, వార్డు సభ్యులు బోయిన సతీష్, పీస కృష్ణ, పలువురు వార్డు సభ్యులు , ఉపాధి హామీ పథక టెక్నికల్ అసిస్టెంట్లు సిబ్బంది వేతనదారులు పాల్గొన్నారు.

## నేతాజీ వీధి ఆక్రమణల తొలగింపు...

- ఈవో చర్యలపై స్థానికులు హర్షం..
- కళాశాల, మార్కెట్ రహదారులపై దృష్టి సారించాలని విజ్ఞప్తి..
- రోడ్లపై వ్యాపారాలు నిరోధించాలని సూచన



నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్:

నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలోని నేతాజీ వీధిలో రోడ్డును ఆనుకొని ఏర్పాటుచేసిన బోర్డుల తొలగింపు ప్రక్రియను బుధవారం ఉదయం యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టారు. సోషల్ మీడియాలోని కథనాలు పలు పత్రికల కథనాలు మేరకు మేజర్ పంచాయితీ ఈవో ద్రాక్షాయిని చేపట్టిన ఈ చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వీధి పరిధిలో నిర్వహిస్తున్న వాణిజ్య సముదాయాలు కనీస పార్కింగ్ సౌకర్యం లేకుండా రోడ్లను ఆక్రమించుకోవడంపై కూడా చర్యలు చేపట్టాలని, బ్యాంకులు పలు వాణిజ్య సంస్థల సిబ్బంది, వినియోగదారులు రోడ్లపై అడ్డంగా కార్లు బైక్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్డు తొలగింపుతోనే బాధ్యత తీరిపోకుండా వాణిజ్య సముదాయాల, నిర్వాహకులకు నోటీసులు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**కళాశాల, మార్కెట్ రహదారిపై దృష్టి సారించండి:** నేతాజీ వీధిలో చేపట్టిన విధంగా అత్యంత రద్దీ కలిగిన కళాశాల రహదారి, మార్కెట్ రహదారిలోని ఆక్రమణలు వ్యాపార నిర్వహణ అడ్డుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రెండు రోడ్లపై రాకపోకలకు ప్రజలు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామపంచాయతీ అధికారులు, ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఈ రహదారులపై దృష్టి సారించి ప్రజలు ఇక్కట్లు తొలగించాలని స్థానికులు వేడుకుంటున్నారు. మార్కెట్లో వృధాగా పడి ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చి రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి దుకాణాలు కేటాయించే ప్రక్రియను చేపడితే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని సూచిస్తున్నారు.

## ఐతమ్ విద్యార్థులకు శిక్షణ

టెక్కలి, జనవరి 22, మేజర్ న్యూస్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ఈసిఈ రెండో ఏడాది చదువుతున్న 280 మంది విద్యార్థులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఉన్న సిఎంస్ ఎక్సైన్స్ సెంటర్ ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్పై ఈనెల 20 నుండి ఫిబ్రవి 15 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.



'ఎడబ్ల్యూఎస్-క్లౌడ్ ఈజ్ ఎమర్జింగ్ టెక్నాల జీ, వైడ్ రేంజ్ ఆఫ్ కంపెనీస్ యుటిలైజేషన్ ది సర్వీసెస్, క్లౌడ్ టెక్నాలజీ హేజ్ వేరియజ్ బెనిఫిట్స్ ఫర్ డెవలపింగ్ ది అప్లికేషన్స్' వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన వారణాశి అనిల్ కుమార్ ఈ తరగతులను నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, హెచ్ ఒడి డాక్టర్ వి.అశోక్ కుమార్, ఎపిఎస్ఎస్ఎసి-స్పాక్ డాక్టర్ బి. రామారావు, ఈసిఈ కో-ఆర్డినేటర్ ఈ జయ, సిఎంస్ సెక్షన్ కో-ఆర్డినేటర్ కె.బి. అనూషలు పర్యవేక్షణ చేస్తున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి .నాగేశ్వరరావు తెలిపారు.

## పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, జనవరి 22, మేజర్ న్యూస్

మండలములోని పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకి ఎమ్మెల్య కోళ్ల లలిత కుమారి శంకుస్థాపన చేసారు జలజీవన్ మిసన్ లో బాగాముగా ఖాసాపేట పంచాయతీ శివారు ముట్యా ముత్యాలమ్మ పాలెంలో 34.10 లక్షల తో నిర్మించే 10 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కూ భూమి పూజ చేయడం జరిగింది, అలానే, రంగాపురం పురం గ్రామం లో 22.00 లక్షల తో పైప్ లైన్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీ ఈ ఈ కె పైడిరాజు ఏ ఈ రొంగలి సన్యాసిరావు ఆయా గ్రామాల సర్పంచ్ లు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు జనసేన నాయకులూ ఓబ్బిన సత్యన్నారాయణ కొట్యాడ ఈశ్వరరావు పాల్గొన్నారు .



# అరకులోయలో ఎయిర్ పోర్ట్: ఎంపీ తనూజరాణి

అరకులోయ, జనవరి 22, మేజర్ న్యూస్:

దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రా ఊటీ అందచందాల అరకులోయకు ఎయిర్ పోర్ట్ మంజూరయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా.తనూజరాణి తెలిపారు.అరకులోయ పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్టు సేవా కేంద్రంను ఎంపీ స్థానిక శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగంతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అరకు సబ్ డివిజన్ పోస్టాఫీసు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా.తనూజరాణి మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న అరకులోయలో కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయం ఏర్పాటు చేసే యోచనలో ఉందన్నారు.అరకులోయలో పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రం ఏర్పాటైన తరహాలోనే ఎయిర్ పోర్టు కూడా మంజూరైతే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని ఆమె చెప్పారు.పాస్ పోర్టు సేవా కేంద్రం ఊహకందని విధంగా ఏర్పాటయిందని, అదే విధంగా ఎయిర్ పోర్టు కూడా ఏర్పాటు కావడం ఖాయమని భావిస్తున్నట్టు ఆమె తెలిపారు.దీనికి ముందుగా అరకులోయలో హెలిపాడ్ సేవలు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటైన పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు.పాస్ పోర్టు విలువల కోసం ఈ ప్రాంతం గిరిజన ప్రజా ప్రతినిధులు,విద్యావేత్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు.విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లాలన్న తపనతో పాస్ పోర్టు కోసం గతంలో తాను నానా అవస్థలు పడ్డానని, ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ సులువుగా, సులభంగా పాస్ పోర్టు పొందే అవకాశం లభించినట్టు ఎంపీ డాక్టర్ గుమ్మా.తనూజరాణి పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రం ఏర్పాటు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.గతంలో సుదూర ప్రాంతమైన విశాఖపట్నంకి వెళ్లి పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకునేవారని, ప్రస్తుతం ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులకు ఆ శ్రమ తప్పిందని ఆయన చెప్పారు.విశాఖపట్నం రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ వెన్నం.ఉపేందర్,పాస్ పోర్టు సేవా ప్రాజెక్ట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కె.జె. శ్రీనివాస,రీజియన్ పాస్ పోర్టు ఆఫీసర్ కె.ఎన్. భాస్కరరావు,అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ డి.ఎస్.యు.నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మైదాన ప్రాంతాల్లోనే కాకుండా గిరిజన ప్రాంతాల్లో కూడా పాస్ పోర్టు సేవా కేంద్రాలను ప్రారంభించడం శ్రేయస్కారమని భావించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రంలోని



అన్ని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గల పోస్టాఫీసు పాస్ పోర్టు సేవా కేంద్రాల ద్వారా లక్షలాదిమందికి పాస్ పోర్ట్ లు మంజూరు చేసినట్టు వారు తెలిపారు.అరకు లోయ పాస్ పోర్టు సేవా కేంద్రం అభ్యున్నతికి అందరూ పాటుపడాలని వారు కోరారు. అనంతరం నూతన పాస్ పోర్టులను పలువురికి ఎంపీ,ఎమ్మెల్యే,అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మా పటేల్, విశాఖ పాస్ పోర్టు అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.డి.సాగర్,



అనకాపల్లి ఏఎస్పి సంజయ్ పాండా, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్లు బి.ఉపేంద్ర, వి.లక్ష్మీ కిషోర్, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు చెట్టి వినయ్,ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్,డుంబ్రిగుడ జడ్పిటిసి జానకమ్మ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి అశోక్,పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, తహసిల్దార్ ప్రసాద్, సీఐ హిమగిరి,ప్రముఖ వ్యాపారవేత్త భేతా. రాజరావు,అరకు సబ్ డివిజన్ పరిధిలోని తంతి తపాలశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడనమ్మకాల నిర్మూళనకు కృషి




కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్ న్యూస్:

జనవిజ్ఞాన వేదిక ఒక సైన్సు ప్రజాఉద్యమం మని, శాస్త్రీయ సమాజాన్ని, మూఢనమ్మకాలను ప్రజలలో నిర్మూళించుటకు కృషిచేస్తుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డేపల్లి మోహనరావు, రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావులు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డబ్బీరు గోవిందరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించి రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రయోగాల పోటీ పోస్టరును అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8,9,10వ తరగతుల విద్యార్థలను సైన్సు పట్ల ఆశక్తి, అభిరుచి పెంపొందించేటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీవివి జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్. సంజీవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ఎస్పీ



కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్ న్యూస్:

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని కుటుంబ సమేతంగా జిల్లా ఎస్పీ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయశాఖ ఆలయ కార్యనిర్వాహణాదికారి వాకచర్ల రాధాక్రిష్ణ, స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణలు స్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలోనికి తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖమండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు.

## పాడి రైతులు పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా నిర్వహిస్తున్న పశువైద్య శిభిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారులు డాక్టర్ లఖినేని కిరణ్కుమార్, ఎం. ప్రజ్ఞచ్చైతన్యలు అన్నారు. మండలంలోగల హరిశ్చంద్రపురం, కొత్తపల్లి గ్రామాల్లో మంగళవారం ఉచిత పశు వైద్య



శిభిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 36 గొర్రెలకు, 21 మేకలకు నట్టల నివారణ మందులు, 644 గొర్రెలకు , 114 మేకలకు అమ్మవారు టీకాలు, 256 కోళ్లల్లో కొక్కెర వ్యాధి నివారణ టీకాలు వేశారు. అలాగే అనారాగ్యంతో ఉన్న 12 పశువులకు, 8 ఎదకురాని ఆవులకు, 6 చూడి పశువులకు, ,9 చూడి నిలవని పశువులకు గర్భస్థ పరీక్షలు చేశారు. గతంలో వేయని పశువులకు 8 జబ్బవాపు, 9 గొంతువాపు, 15 ముద్ద చర్మవ్యాధి, 8 గాలికుంటు వ్యాధినివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు జె.వి.ఓలు లక్ష్మీనరసమ్మ, పద్మ, గ్రామ పెద్దలు శిమ్మ సింహాచలం, దుబ్బ బాబురావు, శివాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో రామభక్తులు మహా అన్నదానం

కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్ న్యూస్:

అయోధ్యలో బాలరాముడును ప్రతిష్టించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కొత్తపేట గ్రామంలో రామభక్తులు సుమారు 5వేలు మందికి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాలరాముడు



ప్రథమవార్షికోత్సవం సందర్భంగా కొత్తపేట రామభక్తులు పిలుపు మేరకు మండల నలుమూలలనుంచి భారీ సంఖ్యలో రామభక్తులు, మహిళ భక్తులు కొత్తపేట శివకేశవ ఆలయ ప్రాంగణంకు చేరుకొని అక్కడ నుంచి ర్యాలీగా శ్రీరామనామస్మరణతో కోటబొమ్మాళి రైతుబజారు వరకు రామదండిగా వచ్చి తిరిగి మళ్లి అక్కడకు చేరుకున్నారు. దీంతో కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాలు రామనామస్మరణతో మారుమ్రోగాయి.

## వేరుశెనగ సాగుపై రైతులకు అవగాహన



కోటబొమ్మాళి, జనవరి 22, మేజర్ న్యూస్:

రబీలో రైతులు సాగుచేస్తున్న వేరుశెనగ పంటపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. ఆయన బుధవారం మండలం హరిశ్చంద్రపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వేరు శెనగ పిక్కలు నాటినప్పుడు ఒక చదరపు మీటరకు 33 మొక్కలు ఉన్నట్లు నాటుకోవాలని, మొక్కలు చనిపోకుండా బ్లైటాక్స్ 3 గ్రాముల మందును ఒక్క లీటరు నీటిలో కలుపుకొని స్ప్రే చేయాలని, విత్తు నాటిన 45 రోజుల తరువాత 200 కేజీల జిప్సంను ఒక ఎకరాకు వేసుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎల్. పవిత్ర, రైతులు పాల్గొన్నారు.

# పాడి పశువుల వలన నిత్యం ఆదాయం

## ఉచిత పశువైద్య శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలి.. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి

**జలుమూరు, జనవరి 22 మేజర్ న్యూస్:**
పాడి పశువుల వలన నిత్యం ఆదాయం అని ఉచిత పశువైద్య శిభిరాలు సద్వినియోగం చేసుకోవాలని, మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం అని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట నియోజకవర్గం, జలుమూరు మండలం, లింగాలవలస గ్రామంలో పశుసంవర్ధక శాఖ బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రత్యేక అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పశువైద్య శిభిరం ఏర్పాట్లు పరిశీలించి ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు.
పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్స తో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధక శాఖ జెడి కే రాజగోపాల్, - డిడి వి జయరాజ్, డిడి సిహెచ్ సత్య ప్రకాష్, ఎడి ఎం. లోకనాథం, పశు వైద్యులు కే.నారాయణమూర్తి, పి.సంతోష్ కుమార్, పి రాధాకుమారి, ఎం దీప్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, స్థానిక సర్పంచ్ దుంగ స్వామి బాబు, బగ్గుగోవిందరావు, పంచ రెడ్డి రామచంద్రరావు, మాజీ సర్పంచ్ గురువిల్లి ఝాన్సీ రాణి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్లాంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..

**నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్:**
నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి కె. సునీత, ఉర్లాం రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెసర, మినుము, వేరుశెనగ, మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులను వివరిస్తూ, సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్లాం సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి రైతులు పాల్గొన్నారు.

## గోతులు తవ్వారు పూడ్చడం మరిచారు..



**పాతపట్నం , జనవరి 22, మేజర్ న్యూస్:**
చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోని ప్రజాప్రతినిధులు. అపార ప్రాణ నష్టం సంభవిస్తే గాని చర్యలు తీసుకోరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, స్థానిక ప్రజలు. పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం హెడ్ క్వార్టర్ నుండి ఆల్ ఆంధ్ర రోడ్డు మార్గంలో గతంలో మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు పైప్ లైన్ వేసేటప్పుడు రోడ్డు మార్గం పూర్తిగా పాడయింది అసలే ఇరుకుల రహదారి చుట్టూ ప్రక్కలా కాలేజీలు నిత్యం స్కూలు బస్సులు ప్రభుత్వ బస్సులు విద్యార్థుల రాకపోకలు,వాహన చోదకులతో రద్దీగా ఉండే రహదారి ప్రదేశము లో ప్రస్తుతం రోడ్డుకి ఇరువైపులా కేబుల్ వర్క్ జరుగుతుండడం వల్ల రోడ్డుకి ఆనించి జెసిబి తో తవ్వకాలు చేపట్టి నేటికీ 20 రోజులు కావస్తుంది ఇంతవరకు ఆ తవ్వకాలు పూడ్చడం లేదు అదే మార్గంలో రోజు ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడడమే కాక ప్రమాద బారిన పడుతున్నారు ప్రాణ నష్టం సంభవిస్తే గాని స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్.అండ్.బి అధికారులు పట్టించుకోరా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## 2,400 కోట్లుతో రైతులకు పంట రుణాలు

### జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.తారకరామారావు



**రామభద్రపురం జనవరి 22 మేజర్ న్యూస్:**
జిల్లాలో ఈ ఏడాది రైతులకు పంట రుణాలు 2400 కోట్లు తో బ్యాంకు రుణాలు అందించమని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వితారకరామారావు తెలిపారు బుధవారం మండల పరిధిలోఆరిక తోట రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న రవి సీజన్ లో మరో 810 కోట్లతో బ్యాంకు ద్వారారుణాలు రైతులకు రుణాలు అందించి ఉన్నామని తెలిపారు ఈ ఏడాది 1025 హెక్టార్లు పంట నష్టం జరిగినట్లు గుర్తించమనిఇందుకోసం 1,56,272రైతులు ఇన్సూరెన్స్ చేకూర్చాలని తెలిపారు రాష్ట్రంలో విజయనగరం జిల్లా 3వ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారుఈడాది రైతుల నుంచి నాలుగు లక్షల 97 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేశామని తెలిపారు ఇంకా 30% దాన్యం కొనుగోలు చేయవలసి ఉందని తెలిపారు జిల్లాలో ఈఏడది 11 వేళ హక్టర్లు మొక్కజొన్న పంట సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు 13 హక్టర్లు మినుములు 6000 వేలు హెక్టర్ లో పెసలు 3000 వేలు హెక్టర్ లో రాగి పంట సాగు చేయడానికి లక్ష్యంగా పెట్టుకుందామని తెలిపారు ఈ ఏడాది 16 వేల మంది కౌలు రైతులు కు 70 కోట్లు రుణాలు అందించలని లక్ష్యంగా పెట్టుకుందామని ఇప్పటివరకు 6 కోట్ల రుణాలు అందించామని దీనికోసం 16 00మంది రైతులు గుర్తించమని తెలిపారు జిల్లాలో ఈ కేవైసీ 22శాతం నమోదు చేసేమని ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి వెంకటయ్య వ్యవసాయ శాఖ సిబ్బంది కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## నంద బలగలో విజయ వంతంగా పశువైద్య శిబిరం

**తె ర్లాం జనవరి 22 (మేజర్ న్యూస్) :**
మండల పరిధిలోని నంద బలగ గ్రామం లో బుదవారం జరిగిన పశువైద్య శిబిరం విజయ వంతం గా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి జే. నరేంద్ర అధ్వర్యంలో 136 పశువులకు సాధార చికిత్సలు 54 ఆవులకు చూడు తనిఖీలు ,,15 ఆవులకు గర్భ కోశ వ్యాధి నివారణకు చర్యలు 34 పశువులకు వ్యాధినిరోధక టీకాలు 400 కోళ్లకు వ్యాక్సిన్ వేయడం వలన 126 మంది పాడి రైతులకు లబ్ది చేసుకుందని వైద్య అధికారి



నరేంద్ర వెల్లడించారు. పశు వైద్య శిబిరాల ద్వారా పాడి రైతులు పశువులకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్ర్యమానికి డాక్టరు ఈ అరుణ సర్పంచ్ గులిపల్లి శ్రీనివాస రావు మాజీ జెడ్. పి.టి.సి తెంటు సత్యం నాయుడు ఎం.పి.టి.సి. నూ కం నాయుడు సచివాలయం వెటర్నరీ సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోలజామ్ గ్రామంలో పలు డయోరియా కేసులు అప్రమత్తమైన వైద్య అధికారులు

**లక్క్యవరపుకోట, జనవరి 22 మేజర్ న్యూస్:**
మండలములోని గోలజామ్ గ్రామం లో కొద్ది రోజుల క్రితం డయోరియా బారిన పడిన కేసులు బయల్పడటం తోవైద్యాధి కారులు అప్రమత్తం అయ్యారు గ్రామాములో ప్రత్యేక బృందం నిత్యమూ ఉంటూ రోగులను పరీక్షిస్తున్నారు ఉచిత మెడికల్ క్యాంపు వారం ఏర్పాటు చేసి బొద్దాం పీ ఎచ్ సి డాక్టర్ శివాని వచ్చి గ్రామం లో ఇంటింటికి వెళ్లి దయారియా రావడానికి కారణాలు తెలుసుకోవడం అలాగే ఈ వ్యాధి రాకుండా అవగాహన కల్పిస్తున్నారు గ్రామం



మొత్తం పరిశుభ్రం పై ప్రత్యేక ద్రుష్టి పెట్టి రోగులకు మందులు అందజేస్తున్నారు ఇప్పటి వరకు 7 కేసులు నమోదు కాగా వారు ఇప్పుడు కోలుకున్నారని ఒకే ఒక్క కేసి ఎస్ కోట ఏరియా హాస్పటల్ కి పంపించడం జరిగింది అని ఆమె తెలిపారు నీరు మనం తీసుకునే ఆహారం కలుషిత మైనప్పుడు దయారియా వంటి వ్యాధులు వస్తాయని పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటూ తీసుకునే ఆహారం నీరు కలుషితము కానివి తీసుకోవాలని సూచించారు.

## ఎస్ఎంసి కమిటీలతో ఎంఈఓ సమావేశం..

**నరసన్నపేట జనవరి 22 మేజర్ న్యూస్ :**
నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, వి.ఎన్. పురం, దేశవానిపేట ప్రాథమికోన్నత పాఠశాలలను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఉన్నతీకరణ అంశంపై విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. నూతన విద్యా విధానం ప్రకారము 60 మంది విద్యార్థుల పైబడిన ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల గా మార్చనున్నారు.

## నాన్ పి వి టి జి లకు జన్మన్ ఇల్లులు మంజూరు చేయాలి

**అరకులోయ, జనవరి 22, మేజర్ న్యూస్:**
భార్యాబిడ్డలతో తలదాచుకునేందుకు గూడు లేక నానా అవస్థలు పడుతున్న నాన్ పివిటిజి కుటుంబాలకు పీఎం జన్మన్ ఇల్లులు మంజూరు చేయాలని,ఆదిమ జాతి గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద మంజూరు చేస్తున్న ఇళ్ల యూనిట్ విలువను ఐదు లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం బుధవారం ఆందోళన చేపట్టింది. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదిమ జాతి గిరిజనులు,నాన్ పివిటిజిలు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం,రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ సహాయక ఇంజనీరు కార్యాలయం ముంగిట సిపిఎం జెండాలను చేతపట్టుకుని బైఠాయించి నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇళ నిర్మాణం కోసం మంజూరు చేస్తున్న రెండు లక్షల 39 వేల రూపాయలు ఖర్చు చేసి ఇల్లు నిర్మించడం కష్టమవుతోందని ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు వాపోయారు. మొండి గోడలతో ఇల్లులు అర్థాంతరంగా నిలిచిపోకుండా ఉండాలంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇళ్ల యూనిట్ విలువను ఐదు లక్షల రూపాయలకు పెంచి విడుదల చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు గెమ్మెలి.చిన్నబాబు,కిండంగి. రామారావు మాట్లాడుతూ జన్మన్ ఇళ్ల నిర్మాణం యూనిట్ విలువను పెంచకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.అదేవిధంగా నాన్ పివిటిజీలకు నూతన గృహాలు మంజూరు చేసి కేంద్ర ప్రభుత్వం పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అనంతరం అధికారులకు సిపిఎం, గిరిజన సంఘం నాయకులు,ఆదిమ జాతి గిరిజనులు, నాన్ పివిటిజిలు వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం,సిపిఎం కార్యనిర్వాహక సభ్యులు బుజ్జి బాబు,సత్య రావు, నితీష్, రాజశేఖర్, ఆనంద్, శేషయ్య,మత్స్యరాజు,శ్రీను,విజయలక్ష్మి,దేవి, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనతి కాలములో ప్రజల హృదయాలలో నిలిచిన జీవీఎంసీ కమిషనర్

### బదిలీపై వెళ్తున్న సంపత్ కుమార్ కు ఆత్మీయ వీడ్కోలు - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, జనవరి 22, మేజర్ న్యూస్:**
పరిపాలనలో కొద్ది కాలంలో ప్రజల మన్ననలదుకున్న జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ను విశాఖ ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తో కలిసి సి.డి.ఎమ్.ఎ గా బదిలీపై వెళ్తున్న జీవీఎంసీ కమిషనర్ కు ఆత్మీయ సన్మానం తో పాటు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి జీవీఎంసీలో అన్ని విభాగాలను సమన్వయపరుస్తూ ప్రతి విభాగానికి దిక్సూచిగా ఉంటూ ప్రతి అధికారికి తగిన సూచనలు చేస్తూ, అవసరమయ్యే మౌలిక వసతులు కలపనే లక్ష్యంగా పనిచేశారని, ప్రతిరోజు ఉదయం అధికారులు, కార్పొరేటర్లు తో కలిసి వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి కృషి చేసేవారని, అలాగే జీవీఎంసీ ఆదాయం పెంచేందుకు, పార్కుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు, ప్లాస్టిక్ నిర్మూలనకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. సిడిఎంఎ కి బదిలీపై వెళ్తున్న కమిషనర్ సంపత్ కుమార్ ను మనం ఘనంగా సన్మానిస్తూ సాదరంగా ఆత్మీయ వీడ్కోలు పలికామన్నారు.డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి అనునిత్యం ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్ తో కలిసి వార్డులలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే వారిని,




విజయవాడ ముంపుకు గురైనప్పుడు ఆయన విజయవాడలో అక్కడ ప్రజలకు సేవలు అందిస్తున్న సమయం లో కూడా విశాఖ నగరంలోని మేఘాద్రి గెడ్డ నీటిమట్టం పెరుగుతుంది అని తెలియపరిస్తే 24 గంటలు అందుబాటులో ఉంటాను ఇబ్బందులు ఉంటే వెంటనే ఫోన్ చేయండి అని భరోసా ఇచారన్నారు. అలాగే విశాఖ నగరం స్వచ్ఛ సర్వేక్షన్ నెంబర్ వన్ స్థానం సాధించేందుకు సి.డి.ఎమ్.ఎ గా సపోర్ట్ చేయాలని తెలిపారు.ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ మిషన్ డైరెక్టర్ గా పని చేసిన అనుభవంతో ఆరు నెలల పని కాలంలో ప్రజలను, పాలకులను, అధికారులను కలుపుకొని ఎవరిని నొప్పించగా పనిచేశారని ఈయన కాలంలో కింద స్థాయి వర్గ ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారామ్ మాట్లాడుతూ మురికివాడల ప్రజలకు, శ్రమజీవులకు, పేద ప్రజలకు జీవీఎంసీ కమిషనర్ పాలనలో ఎంతో మేలు జరిగిందన్నారు. సిపిఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్ మాట్లాడుతూ జీవీఎంసీ అవసరాలు ప్రభుత్వం పరంగా సిడిఎంఏతో ముడిపడి ఉంటాయని కార్మిక నాయకులుగా సమస్యలతో మీ వద్దకు వస్తే సమస్యని పరిష్కార దిశగా స్పందించాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో కమిషనర్ గా పనిచేసిన ఆరు నెలల కాలం ఎంతో సంతృప్తినిచ్చిందని, అందుకు ప్రజాప్రతిథులు, అధికారులు, ఉద్యోగులు సహకరించారని తెలిపారు. జీవీఎంసీ పరిపాలనలో పనిచేసే వారిపై నమ్మకం ఉంచాలని, సమస్యలు తప్పుదోవ పట్టించే వారిని గమనించాలని, మనిషి స్థాయి చూడకుండా మనిషిగా గుర్తించి పని చేయించాలన్నారు. మురికివాడల ప్రాంతాలలో పర్యటించి ఎక్కువ అపరిశుభ్రత ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రతా చర్యలు చేపట్టానని, కౌన్సిల్, కార్పొరేటర్ల సహకారంతో పరిశ్రమల నీటి చార్జీలు పెంచి జీవీఎంసీ కి ఆదాయాన్ని పెంచామని, 500 కోట్లతో నీటి పైపులైన్లు మంజూరు చేశామని, నగరాన్ని పరిశుభ్రతతో సుందర నగరంగా తీర్చిదిద్దినట్లయితే జీవీఎంసీ కి స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో మొదటి స్థానం దక్కుతుందని తెలిపారు. నగరం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సాయి శక్తులా కృషి చేశానని, అలాగే కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేయకుండా మెస్ లను ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీరు కు సూచించారు. ప్రతి వార్డులలో అన్ని వివరాలతో కూడిన ఒక మ్యాప్ ను రూపొందించి ప్రతి వార్డు నందు ప్రదర్శించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు సూచించారు. 1150 ఖాళీ ప్రదేశాలను సంరక్షించే దిశగా పార్కులను అభివృద్ధి చేస్తే విశాఖ పోర్ట్ ట్రస్ట్ వాటికి ఆర్థిక సహకారం అందిస్తుందని డిడి హెచ్ ఎమ్.దామోదరరావు కు సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ఎస్ హెచ్ జి మహిళల సేవలను వినియోగించి వారికి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు రివాల్వింగ్ ఫండ్ ప్రతీ వార్డులో ఏర్పాటు చేసుకోవాలని పిడి-యుసిడి కి సూచించారు. సి.డి.ఎమ్.ఎ కి వెళ్తున్నా జీవీఎంసీ కి అధిక ప్రాధాన్య ఇస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎస్స్పిసిఆర్ ఆదేశాలతో పిల్లల వార్డ్,ఓపి కేంద్రం ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 22 మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్స్పిసిఆర్)ఆదేశాలతో నగరంలో గల రెడ్నం సూర్య ప్రసాదరావు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో పిల్లలకోసం ప్రత్యేకంగా ఓపి చీటీలు వ్రాసే కేంద్రం,తనిఖీ గది,ఆరు బెడ్లుతో ప్రత్యేక వార్డ్ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మూడు చోట్ల పిల్లలతో కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి,వైద్యురాలు జ్యోతిర్మయి,ఆసుపత్రి ఆర్ఎంఓ నవీన కుమార్ ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల ప్రధాన ఆసుపత్రుల్లో బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రత్యేక ఔట్ పేషెంట్ కేంద్రాలు,ప్రత్యేక వార్డులు నెలకొల్పాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు,దీనిలో భాగంగా గత నెలలో ఆసుపత్రి ఉన్నతాధికారుల సమక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జరిపిన సమీక్షలో తాము బాలల కోసం ఈ ప్రత్యేక ఏర్పాట్ల ఆవశ్యకతపై స్పష్టమైన ఆదేశాలు జారీచేశామని అన్నారు,దీనికి స్పందించిన ఆసుపత్రి అధికారులు ఓపి విభాగం,వైద్య తనిఖీ విభాగం,ప్రత్యేక వార్డ్ ఏర్పాటు చేయడం ఉత్తరాంధ్ర జిల్లాల బాలల విజయంగా భావిస్తున్నామని అన్నారు,వీటి ఏర్పాటుతో బాలలకు ఎంతో ఉపయుక్తంగా మారబోతోందని హర్షం వ్యక్తం చేశారు. నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు పాటిస్తూ వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తమ ఆసుపత్రిలో పెద్ద పీట వేయాలనే సంకల్పంతో వీటిని ఏర్పాటు చేశామని అన్నారు,ఆయా నూతన కేంద్రాల్లో నిర్విరామంగా పిల్లలకోసం ప్రత్యేక సదుపాయాలు,ఏర్పాట్లు జరిగేలా పర్యవేక్షణ జరిపి బాలల హక్కులను పరిరక్షిస్తామని అన్నారు,ఈ నూతన కేంద్రాలు,ప్రత్యేక వార్డు ఏర్పాటువల్ల ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిస్సా నుండి వైద్యానికొచ్చే పిల్లలకు మెరుగైన సేవలు అందే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పి.ఎం.ఓ.ఓ.ఉమా శ్రీనివాస్,చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ రమణ కుమారి,జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధులు,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం జిల్లా ప్రతినిధులు కె.ఎల్లయ్య,ఎం.హరీష్ కుమార్ ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.